



www.tharanam.net

# తరణం

THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025

RNI NO APTEL/2016/69526


**తరణం శుభమస్తు**

బుధవారం అక్టోబర్ 16 2024

శ్రీ క్రోధి నామ సంవత్సరందక్షిణాయణం - శరదృతువుఆశ్వయుజ మాసం - శుక్ల పక్షంతిథి: చతుర్దశి రా08.41 వరకువారం: బుధవారం (సౌమ్యవాసరే)

నక్షత్రం: ఉత్తరాభాద్రదుర్ముహూర్తము: ఉ.11.37 - 12.24అమృతకాలం:ఉ5.00- 5.30 సా.3.00 -4.00రాహుకాలం:మ12.00 - 1.30 యమగండ/కేతుకాలం:ఉ07.30 - 09.00

సర్వేజనా సుఖినో భవంతు -శుభమస్తు

వి మల్లికార్జున స్వామి


సంపుటి : 09 సంచిక : 47 వైఎస్ఆర్/కడప బుధవారం 16 అక్టోబర్ 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 09 Issue : 47 YSR/KADAPA Wednesday, 16 October 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00


# మన డేటా.. మన డేటా సెంటర్లలోనే

### ఆకాశ్ అంబానీ

ఇంటర్నెట్ డెస్క్: అక్టోబర్ 15. (తరణం బ్యూరో)నాలుగేళ్లకు ఒకసారి జరిగే వరల్డ్ టెలీకమ్యూనికేషన్ స్టాండర్డైజేషన్ అసెంబ్లీ-2024 ఈవెంట్ ఈ ఏడాది దిల్లీలో అట్టహాసంగా మొదలైంది. ఈ ఈవెంట్‌ను ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో కలిసి ఎగ్జిబిషన్‌లోని స్టాళ్లను పరిశీలించారు. దేశీయ ఆవిష్కరణలు ప్రదర్శించేందుకు నిర్వహించే ఇండియన్ మొబైల్ కాంగ్రెస్ 2024) ఈవెంట్ 8వ ఎడిషన్‌ను కూడా ఈ కార్యక్రమంలోనే నిర్వహించారు. ఈ సందర్భంగా డేటా సెంటర్ల గురించి రిలయన్స్ జియో ఛైర్మన్ ఆకాశ్ అంబానీ ప్రస్తావించారు.'ఆత్మనిర్భర్'లో భాగంగా.. డేటా సెంటర్లను భారత్‌లో నెలకొల్పే సామర్థ్యం ఉన్నందున అవి దేశంలోనే ఉండాలని ఆకాశ్ అన్నారు. డేటా సెంటర్ పాలసీ 2020 ముసాయిదాను నవీకరించే ప్రక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. దీంతో భారత్‌లోని డేటా మొత్తం ఇక్కడి డేటా సెంటర్‌లోనే ఉంటుందన్నారు. భారత్ ఏఐ సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ఆకాశ్ అంబానీ అన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం.. ఇలా ప్రతి రంగంలోనూ ముందుకెళ్లేందుకు ఏఐ ఓ విప్లవాత్మక




సాధనమని పేర్కొన్నారు. అందుకే ఏఐ, మెషిన్ లెర్నింగ్ డేటా సెంటర్‌లు ఏర్పాటుచేసేందుకు సిద్ధంగా ఉన్న కంపెనీలను ప్రభుత్వం ప్రోత్సహించాలన్నారు.

# ట్రంప్ మాట మీద నిలబడే వ్యక్తి కాదు

### హారిస్



వాషింగ్టన్: అక్టోబర్ 15. (తరణం బ్యూరో)త్వరలో అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఉపాధ్యక్షురాలు కమలా హారిస్‌ప్రచారాల్లో దూకుడు పెంచారు. తన ప్రచారాల్లో తరచూ ప్రత్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంఎ అనుసరించే విధానాలపై విమర్శనాస్త్రాలు సంధిస్తుంటారు. తాజాగా ఓ టీవీ షోలో పాల్గొన్న హారిస్ ట్రంప్‌పై తీవ్రంగా మండిపడ్డారు. ట్రంప్ మాట మీద నిలబడే వ్యక్తి కాదన్నారు. ట్రంప్‌నకు మద్దతు ఇవ్వని వారిని, తన విధానాలను అనుసరించకుండా ఎదురు తిరిగేవారిని దేశానికి శత్రువుగా పరిగణిస్తారని ఆరోపించారు. అది ఆయన మాటల్లోనే అర్థమవుతోందని వ్యాఖ్యానించారు. ఎన్నికల రోజు ట్రంప్ మద్దతుదారులు చేసే పనులను చూసి.. ఆందోళన చెందనని ఆమె పేర్కొన్నారు. ఆయన చేసే పనులు ప్రజల స్వేచ్ఛను ప్రమాదంలో పడేస్తాయని మండిపడ్డారు. మనలోనే మనకు శత్రువులు ఉన్నారని, రాడికల్ లెఫ్ట్ భావజాలంతో కొందరు వెర్రితలలు వేస్తున్నారని ఆరోపించారు. ట్రంప్ మళ్లీ అధికారంలోకి వస్తే అమెరికాకు ప్రమాదంగా మారతాడన్నారు. అధికారంలోకి వస్తే ఆయన దేశ సమస్యలను కాకుండా... విద్యార్థులను, జర్నలిస్టులను, ఎన్నికల అధికారులను, న్యాయమూర్తులను లక్ష్యంగా చేసుకుంటాడన్నారు. తనపై రాజకీయంగా వ్యతిరేకతను చూపుతున్న వారిపై చర్యలు తీసుకోవడానికి నేషనల్ గార్డ్ లేదా యూఎస్ మిలిటరీని ఉపయోగించాలని ట్రంప్ ఇటీవల అన్న మాటలను ఆమె గుర్తు చేశారు. కాగా ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో నిర్వహిస్తున్న సర్వేల్లో ట్రంప్‌తో పోలిస్తే అభ్యర్థి రేసులో గెలుపు అవకాశాలు హారిస్‌కే ఎక్కువగా ఉన్నట్లు వివిధ సర్వేలు వెల్లడించాయి. అంతేకాక ప్రచారాల కోసం ఆమెకు పెద్ద మొత్తంలో విరాళాలు అందుతున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెలువడుతున్నాయి. అమెరికన్ యూనివర్సిటీ ప్రొఫెసర్, రాజకీయ శాస్త్రవేత్త అలన్ లిచ్‌మన్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్‌పై కమలా హారిస్ విజయం సాధిస్తారని జోస్యం చెప్పారు.

# దామగుండం రాడార్ కేంద్రానికి శంకుస్థాపన చేసిన రాజ్‌నాథ్

పూడూరు: అక్టోబర్ 15. (తరణం బ్యూరో)భారత నౌకాదళానికి సంబంధించిన 'వెరీ లో ఫ్రీక్వెన్సీ' (వీఎల్ఎఫ్) కమ్యూనికేషన్ ట్రాన్స్‌మిషన్ స్టేషన్ రాడార్ కేంద్రానికి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ శంకుస్థాపన చేశారు. వికారాబాద్ జిల్లా పూడూరు మండలం దామగుండం అటవీ ప్రాంతంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్, తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, నేవీ ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ స్టేషన్ నిర్మాణానికి అటవీ శాఖకు చెందిన 2,900 ఎకరాలను రాష్ట్ర ప్రభుత్వం విశాఖపట్నం కేంద్రంగా పనిచేస్తున్న 'ఈస్టర్న్ నావెల్ కమాండ్'కు ఆరు నెలల క్రితమే అప్పగించింది. దామగుండంలో నేవీ రాడార్ స్టేషన్‌తో పాటు టౌన్‌షిప్ నిర్మాణం కానుంది. ఇందులో పాఠశాలలు, ఆసుపత్రి, బ్యాంక్, మార్కెట్ వంటి సదుపాయాలుంటాయి. నేవీ యూనిట్‌లో సుమారు 600 మంది ఉద్యోగులు, ఇతర సిబ్బంది ఉంటారు. మొత్తంగా ఈ టౌన్‌షిప్‌లో సుమారు 2,500-3,000 మంది నివసించే అవకాశముంది. ఈ ప్రాజెక్టులో భాగంగా దామగుండం రిజర్వ్ ఫారెస్టు



చుట్టూ దాదాపు 27 కి.మీ. రోడ్డును నిర్మించనున్నారు. కొత్త వీఎల్ఎఫ్ కేంద్రాన్ని 2027 లోగా పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.

# 5 ఏళ్లలో టాటా గ్రూపు నుంచి 5 లక్షల ఉద్యోగాలు

దిల్లీ: అక్టోబర్ 15. (తరణం బ్యూరో)రాబోయే ఐదేళ్లలో తయారీ రంగంలో టాటా గ్రూపు 5 లక్షల ఉద్యోగాలు సృష్టించబోతోందని ఆ గ్రూప్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ తెలిపారు.

సెమీ కండక్టర్, ఎలక్ట్రిక్ వెహికల్, బ్యాటరీ, సంబంధిత రంగాల్లో ఈ ఉద్యోగాలు రానున్నాయని చెప్పారు. ఇండియన్ ఫౌండేషన్ ఫర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ సింపోజియంలో ఈమేరకు మంగళవారం ఆయన మాట్లాడారు. తయారీరంగంలో పెద్దఎత్తున ఉద్యోగ సృష్టి జరగకుండా అభివృద్ధి చెందిన దేశంగా మారడం అంత సులువు కాదని చెప్పారు. సెమీ కండక్టర్, ప్రెసిషన్ మానుఫాక్చరింగ్, అసెంబ్లీ, ఎలక్ట్రిక్ వెహికల్, బ్యాటరీలు, సంబంధిత రంగాల్లో టాటా గ్రూపు పెట్టుబడులు రాబోయే ఐదేళ్లలో ఐదు లక్షల ఉద్యోగాలు సృష్టించబోతోందని చంద్రశేఖరన్ అన్నారు. అస్సాంలోని సెమీ కండక్టర్ ప్లాంట్, ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీలకు సంబంధించి పలు ప్లాంట్లను ఏర్పాటుచేస్తున్నట్లు ఈసందర్భంగా ప్రస్తావించారు. ఈ ప్లాంట్ల వల్ల పర్యావరణ వ్యవస్థలో మరిన్ని చిన్నచిన్న పరిశ్రమలు సైతం ఏర్పాటుకానున్నాయని చెప్పారు. తయారీ రంగంలో ఈ స్థాయిలో ఉద్యోగాల కల్పన జరగాలంటే ప్రభుత్వ సహకారం కూడా అవసరమని పేర్కొన్నారు. సెమీ కండక్టర్ వంటి



తయారీ రంగాల్లో వచ్చే ప్రతీ ఉద్యోగానికి పరోక్షంగా 8-10 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని చంద్రశేఖరన్ అన్నారు.

# ఎగువన వర్షాలు.. కృష్ణా నదికి మళ్లీ వరద



తాడేపల్లి: అక్టోబర్ 15. (తరణం బ్యూరో)ఎగువన మహారాష్ట్ర, తెలంగాణలో కురుస్తున్న వర్షాలతో కృష్ణా నదిలోకి మళ్లీ వరద చేరుతోంది. సోమవారం ప్రకాశం బ్యారేజీకి 45వేల క్యూసెక్కుల వరదనీరు వచ్చినట్లు ఏఈ దినేశ్ తెలిపారు. ఆ వరదను సముద్రంలోకి విడుదల చేస్తున్నట్లు చెప్పారు. కృష్ణా నది పరివాహక ప్రాంతంలో నివాసముంటున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తాడేపల్లి తహసీల్దార్ ఓ ప్రకటనలో కోరారు. మత్స్యకారులు నదిలో చేపల వేటకు వెళ్లొద్దన్నారు

# 48 గంటల్లో నిందితులను పట్టుకున్నాం

### : ఏపీ హోం మంత్రి అనిత



అమరావతి: అక్టోబర్ 15. (తరణం బ్యూరో)శ్రీ సత్యసాయి జిల్లాలో అత్తాకోడళ్లపై అత్యాచార ఘటనలో నిందితులను 48 గంటల్లోనే పోలీసులు పట్టుకున్నారని ఏపీ హోం మంత్రి అనిత తెలిపారు. వారికి వేగంగా శిక్ష పడాలని సీఎం చంద్రబాబు ఆదేశించినట్లు చెప్పారు. దీనిపై విచారణను ప్రత్యేక కోర్టుకు అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నామన్నారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో అనిత మాట్లాడారు. "సీసీ కెమెరాల ద్వారా నిఘా పెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. దీనిలో ప్రజల భాగస్వామ్యం ఉండాలని కోరుతున్నాం. ఇళ్లు, వాణిజ్య సముదాయాల వద్ద పెట్టుకున్న సీసీ కెమెరాలను పోలీసుశాఖకు అనుసంధానం చేస్తే నేర నియంత్రణ సాధ్యమవుతుంది. పోలీసులకు ఆయుధాల్లాగే ప్రజలకు మొబైల్ ఫోన్లు ఉన్నాయి. వాటిని వినియోగించి నేర నియంత్రకు సహకరించాలి. సమాచారం ఇచ్చే వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం. మహిళల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. శ్రీసత్యసాయి జిల్లాలో జరిగిన ఘటనలో ఐదుగురు నిందితులను పట్టుకోగా.. వారిలో ఒకరిపై 37 కేసులు ఉన్నాయి. ఆ నిందితుడిపై అత్యాచార ఆరోపణలూ ఉన్నాయి. అందుకే త్వరితగతిన విచారణకు ఈ కేసును ప్రత్యేక కోర్టుకు అప్పగిస్తున్నాం. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదు" అని హోం మంత్రి అన్నారు.

# కల్తీ నెయ్యి వ్యవహారం.. స్వతంత్ర విచారణలో రాష్ట్ర పోలీసుల జోక్యం ఉండదు:

### ఏపీ డీజీపీ



అమరావతి: అక్టోబర్ 15. (తరణం బ్యూరో) తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వ్యవహారంలో కేంద్రం చేపట్టే స్వతంత్ర విచారణలో రాష్ట్ర పోలీసుల జోక్యం ఉండదని ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు అన్నారు. కల్తీ నెయ్యి కేసులో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్‌ను సుప్రీంకోర్టు అనుమానించలేదని చెప్పారు. ఈ వ్యవహారంలో స్వతంత్ర దర్యాప్తు జరగాలన్న ఉద్దేశంతోనే ప్రత్యేక బృందం ఏర్పాటు చేసిందని వెల్లడించారు. సిట్ సభ్యులుగా సర్వశ్రేష్ఠ త్రిపాఠి, డీఐజీ గోపీనాథ్ జెట్టి పేర్లను పంపామని తెలిపారు. తెదేపా కేంద్ర కార్యాలయం, గన్నవరం పార్టీ ఆఫీస్‌పై దాడి కేసులతో పాటు మరో రెండు కేసులను సీఐడీకి బదిలీ చేసినట్లు డీజీపీ తెలిపారు. వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై లుకౌట్ నోటీసు ఉందన్నారు. ఓ కేసులో గుంటూరు జిల్లా ఎస్పీ దీన్ని జారీ చేశారని చెప్పారు.

# శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ గుడిలో 17,న పౌర్ణమి సందర్భంగా "కుంకుమ" పూజలు



(అనకాపల్లి.అక్టోబర్ 15,తరణం ప్రతినిధి)స్థానిక అనకాపల్లి గవరపాలెం శతకం పట్టు వద్ద కొలువైన ప్రసిద్ధి చెందిన శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం లో ఈ నెల 17,న గురువారం శ్రీ కనకదుర్గమ్మ గుడిలో పౌర్ణమి "కుంకుమ" పూజలు జరుగుచున్నవని,పౌర్ణమి బుధవారం రాత్రి 8 గంటల నుండి గురువారం సాయంత్రం 05:30 గంటల వరకు ఉంటుందని భక్తులు పూజ చేసుకోవలిసిన వారు ముందుగా ఆలయం వద్దకు వచ్చి పేర్లు నమోదచేసుకుంటారని ఆలయ ప్రధాన అర్చకులు భోగా పురుపు వెంకటరమణ (బాబు),పర్యవేక్షకులు ఉదయగిరి చంద్రశేఖర్ తెలిపారు,ఈ కార్యక్రమం లో ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ,ఆలయ శాశ్వత చైర్మన్,ఆలయ నిర్వాహకులు కాండ్రేగుల నాయుడు మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అబ్దుల్ కలాం దార్శనికుడు,స్ఫూర్తి ప్రదాత

### డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి, రాజ్య సభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి



కమలాపురం, వేంపల్లి. అక్టోబర్ 14(తరణం విలేఖరి)భారతమాజీరాష్ట్రపతి,భారత రత్న,క్షిపణి పితామహుడు స్వర్గీయ ఏపీజే అబ్దుల్ కలాం గొప్ప దార్శనికుడు, మార్గ దర్శి అని రాజ్య సభ మాజీ సభ్యులు, ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి అన్నారు..కలాం 93 వ జయంతి నీ కాంగ్రెస్ నాయకులు మంగళవారం వేంపల్లి లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ స్వయం కృషి,స్వీయ ప్రతిభ తో ఒక సామాన్యుడు మాన్యుడు,అసామాన్యుడు కాగలడని,రామేశ్వరం నుండి రాష్ట్రపతి భవన్ వరకు పోగలడని,ఒక పేపర్ బాయ్ శాస్త్రవేత్త కాగలడని కలాం గారు నిరూపించారన్నారు."కలలు కనండి - వాటిని సాకారం చేసుకోండి" అని ఆయన ఇచ్చిన సందేశం ప్రపంచ వ్యాప్తంగా యువతకు తారక మంత్రం లా పని చేసిందన్నారు. రక్షణ,అంతరిక్ష,వైద్య,మానవ రంగాల కోసం కృషి చేసిన శాస్త్రవేత్త అన్నారు.అగ్ని,పృథ్వీ క్షిపణుల రూప శిల్పి కలాం అన్నారు. "ఉడతను పెంచాను - పారిపోయింది చిలుకను పెంచాను - పారిపోయింది మొక్కను పెంచాను - రెండూ తిరిగి వచ్చాయి."అన్న ఆయన సూక్తి వల్ల పర్యావరణం పట్ల,చెట్ల పెంపకం పట్ల ఆయనకున్న అవగాహనను తెలియ జేస్తుంది.ఆయన నిత్య విద్యార్థి.అందుకే అబ్దుల్ కలాం గారి జన్మదినమైన అక్టోబర్ 15 ను "అంతర్జాతీయ విద్యార్థి దినం" గా ఐక్యరాజ్య సమితి ప్రకటించింది. ఆయననిరాడంబరత,మానవీయత ప్రతి ఒక్కరికీ ఆదర్శం,అనుసరణీయం,స్ఫూర్తిదాయకం అని తులసి రెడ్డికొనియాడారు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సుబ్రమణ్యం, ధ్రువకుమార్ రెడ్డి,రామకృష్ణ, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న,వినయ్,సుబ్బ రాయుడు, వెంకటేష్, మహబూబ్ బాషా,మదార్,నాగరాజు,వేమా రాజా, వేమయ్య,బద్రి ,రవి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ గురుకులంలో ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



బ్రహ్మంగారి మఠం, అక్టోబర్ 15(తరణం విలేఖరి) : మండలంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల బాలుర పాఠశాలలో అణు పితామహుడు, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి విద్యార్థులకు అబ్దుల్ కలాం జీవితం భారతదేశానికి అణు పరీక్షలు చేసి మిస్సెల్ పితామహుడుగా దేశ అభివృద్ధి కోసమే వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ పద్మనాభ మూర్తి తెలిపారు. విద్యార్థులకు మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుబ్బరామయ్య, ఉపాధ్యాయులు బసిరెడ్డి, హిదయతుల్ల, ప్రేమ్ కుమార్, బొల్లు రామమోహన్, గురు రత్నం, అశోక్, ప్రవీణ్, నాగభూషణం, శివ నారాయణ, నాగసుబ్బారెడ్డి, మహేంద్ర, ప్రవీణ్, మహేష్, రాహుల్, షంశీర్, శ్రీనివాసులు, తిరుపాళ్, ప్రతాప్, నాన్ టీచింగ్ వారు సత్యం, కిషోర్, దేవదాస్, అమీర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పల్లె పండుగలతో గ్రామాల్లో మళ్లీ కొత్త వెలుగులు

### పోతు గుంట రమేష్ నాయుడు



రాజంపేట.అక్టోబర్. 15(తరణం ప్రతినిధి పల్లె పండుగలతో గ్రామాలలో మళ్ళీ కొత్త వెలుగులు చిగురుస్తున్నాయని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇన్చార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు అన్నారు.మంగళవారం రాజంపేటలోని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు స్వగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ పల్లె పండుగ కార్యక్రమంతోగ్రామాల్లో మళ్లీ కొత్త వెలుగులు చిగురిస్తున్నాయన్నారు. ఐదేళ్లుగా దూరమైన అభివృద్ధికి ఇప్పుడు రెక్కలొస్తున్నాయని తెలిపారు. ప్రజలు కోరుకున్న అభివృద్ధి పనులు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం అందించిన 15వ ఆర్థిక సంఘం నిధులు, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులు మొత్తంగా రూ.4,500 కోట్లు కూటమి ప్రభుత్వం వెచ్చిస్తుందన్నారు.పల్లెల రూపురేఖలు మార్చేందుకు, గ్రామాల ఆర్థిక పరిపుష్టికి ఈ నిధులు దోహదం చేస్తాయనడంలో సందేహం లేదన్నారు. ఇది మంచి ప్రభుత్వం అనేందుకు పల్లెపండుగే నిదర్శనం అని కొనియాడారు.గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కల్యాణ్ కి ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి అనేది ఏంటో కూటమీ ప్రభుత్వం చేసి చూపిస్తుందన్నారు. పల్లె పండుగతో అన్ని గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందు తాయని అన్నారు.

# పాఠశాలలో పోస్టల్ ఆవిష్కరణ



ఒంటిమిట్ట అక్టోబర్ 15 తరణం విలేఖరి ఒంటిమిట్ట మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం జాతీయ న్యాయ సేవాధికార సంస్థ పోస్టల్ ఆవిష్కరణ నిర్వహించామని ఒంటిమిట్ట ఎంఈఓ డి ప్రభాకర్ తెలిపారు. ఇందులో భాగంగా ఒంటిమిట్ట మండల పరిధిలోని చేనువారి పల్లి ప్రాథమిక పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అవ్వారు పెద్ద రెడ్డయ్య తమ విద్యార్థులతో కలిసి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఉచిత న్యాయ సహాయానికై అందరికీ అందుబాటులో న్యాయానికై కృషి చేస్తుందని అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోస్టర్‌ను ప్రజలకు అందుబాటులో ఉంచామని తెలిపారు.

# అసలు మద్యం మాఫియా సూత్రధారి జగనాసురుడే

### ..కొణతాల వెంకటరావు




(అనకాపల్లి.అక్టోబర్15,తరణం ప్రతినిధి)2019 ఎన్నికలకు ముందు ఊరు వాడ ఎక్కడబడితే అక్కడ మద్యనిషేధం చేస్తామని చెప్పి ప్రజల ప్రాణాలను తీసింది కాకుండా ప్రజాధనాన్ని దోచుకున్న ఏకైక మద్యం మాఫియా డాన్ జగన్ రెడ్డి కాదా అని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు జగన్ రెడ్డి పై విరుచుకుపడ్డారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మద్యం ఉత్పత్తి చేసే డిష్టలరీ యజమానులను బెదిరించి వాటిని మిథున్ రెడ్డి, విజయసాయిరెడ్డి,చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,వై వి సుబ్బారెడ్డి లకు అప్పనంగా దోచిపెట్టి, ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టి, నాణ్యతలేని మద్యాన్ని ఉత్పత్తి చేసి ప్రజల జీవితాలతో చలగాటమాడి 30 వేల మంది చావుకి జగన్ రెడ్డి కారకుడు అయినా విషయం ప్రజల గ్రహించి మొన్న ఎన్నికల్లో జగన్ రెడ్డి గ్యాంగ్ కి బుద్ధి చెప్పారని వెంకటరావు అన్నారు. ధరలు పెంచుతూ పోతే తాగేవాళ్లు తగ్గుతారని, వారి జీవన ప్రమాణాలు పెరుగుతాయని చెప్పి మద్యం అమ్మకాల్ని పెంచుకుంటూ పోతూ 72శాతం పెంచారని వెంకటరావు దుయ్యబట్టారు. ఇంతటితో ఆగకుండా జగనాసురుడు మద్యం ఆదాయాన్ని బ్యాంకులకు చూపించి 25 వేల కోట్లు రూపాయలు అప్పులు తెచ్చిన ఘనుడు ఆంధ్రప్రదేశ్ చరిత్రలో జగన్ రెడ్డి ఒక్కరేనని,రివర్స్ పాలనతో రాష్ట్రాన్ని అభివృద్ధిని అధోగతి పాలు చేశారని వెంకటరావు మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం నాణ్యమైన మద్యాన్ని తయారు చేసే విధంగా డిస్టలరీల యజమానులకు భరోసా కల్పిస్తూ పూర్వ పద్ధతిలో అన్ని రకాల బ్రాండ్లను ఉత్పత్తి చేసి ప్రజలు ఆరోగ్యం బాగుండే విధంగా నిబంధనలను పారదర్శకంగా మద్యం పాలసీని ప్రకటించి, ప్రభుత్వానికి ఆదాయం వచ్చే విధంగా,అదే సమయంలో ప్రజలు ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకున్నారని, ఈ చర్యల మూలంగా రాష్ట్రానికి 1800 కోట్లు ఆదాయం వచ్చిందని, లిక్కర్ షాపులు ప్రతి నెల చెల్లించే కిస్తీ ద్వారా వేల కోట్లు ప్రభుత్వ ఖజానాకు జమ అవుతుందని, బలహీనవర్గాలు శెట్టిబలిజ సామాజిక వర్గం కల్లుగీత కార్మికులకు ఉపాధి కల్పించే విధంగా 10శాతం షాపులు కేటాయించి వారికి ఉపాధి అవకాశాలు కల్పించారని, ఇది తట్టుకోలేని జగన్ రెడ్డి, బడుగు బలహీన వర్గాలు ఆదాయ వనరులు పెరగడం ఇష్టం లేని జగన్ రెడ్డి మద్యం పాలసీపై,మంత్రులు శాసనసభ్యులపై దుష్ప్రచారాలు చేసి లబ్ధి పొందాలని యలహంక ప్యాలెస్ నుండి ఎక్స్ లో జగన్ రెడ్డి మాట్లాడటం చూస్తుంటే దెయ్యాల వేదాలు వల్లించిన చందంగా ఉందని వెంకటరావు అన్నారు.జగన్ రెడ్డికి సూటి ప్రశ్న మద్యం అమ్మకాలపై స్పెషల్ డ్యూటీ పేరుతో వసూలు చేసిన సొమ్ము ఏ ఖాతాలో ఉందో జగన్ రెడ్డి బహిరంగ ప్రకటన చేయాలని వెంకటరావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా నోబెల్ టీచర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు కాండ్రేగుల సత్యనారాయణ పార్లమెంట్ బీసీ సెల్ అధికారి ప్రతినిధి విల్లూరు రమణబాబు యలమంచిలి బంగార్రాజు తదితరులు పాల్గొన్నారు.

# పాత ప్రభుత్వ మద్యం షాపుల పరిధిలోనే ఉండాలి



ఒంటిమిట్ట అక్టోబర్ 15 తరణం విలేకరి కొత్తగా ఏర్పాటు అయ్యే మద్యం షాపులు పాత ప్రభుత్వ మద్యం షాపుల పరిధిలోనే ఉంటే బాగుంటుందని ఒంటిమిట్ట భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పేరూరు కొండయ్య మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆంధ్ర భద్రాద్రి శ్రీ కోదండరామస్వామి దేవాలయం ఎన్ హెచ్ 716 జాతీయ రహదారి ప్రక్కనే ఉన్నందున ఈ జాతీయ రహదారిపై దేవాలయం నుండి రాజంపేట వైపు 2 కిలోమీటర్లు కడప వైపు 2 కిలోమీటర్ల లోపు కొత్త మద్యం షాపులు పెట్టరాదని అన్నారు.

# కరాటే తో మానసిక ఉల్లాసం

### - విజయభారతి విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎన్.సేతు
### - అక్టోబర్ 15 న కరాటే మాస్టర్ల దినోత్సవం



మదనపల్లి అక్టోబర్ 15, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :అక్టోబర్ 15 న కరాటే మాస్టర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రాండ్ మాస్టర్ డాక్టర్ ఏ.ఆర్.సురేష్ ఆద్వర్యంలో మహాగురు సోకేసార్ అనంతన్ మాస్టర్ పుట్టిన రోజు వేడుకలు జరుపుకొన్నారు. ఒకినావా గొజిరియో డూ ఫెడరేషన్ వ్యవస్థాపకులు మహాగురు సోకేసార్ అనంతన్ పుట్టిన రోజు సందర్భంగా అంతర్జాతీయ కరాటే మాస్టర్ల దినోత్సవం మంగళవారం మదనపల్లె యూత్ కరాటే అండ్ స్పోర్ట్స్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్య క్రమానికి విజయభారతి విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎన్.సేతు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వారికి కరాటే విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు.డాక్టర్ ఎన్.సేతు చేతులమీదుగా సన్మాన గ్రహీతలు కరాటే బ్లాక్ బెట్స్ టీ.మహేశ్వర్, ఎస్ మొహమ్మద్ ఐమాన్, ఎస్ మోహిబుల్ రెహ్మాన్, ఎస్ కాలేషా మస్తాన్, ఎస్. మహమ్మద్ ఉమర్, కె లాస్య, టి తేజిత్. పి అష్వాత్ భాష, కె.తనుష్ కుమార్ రెడ్డి, ఎస్ జైత్రమాదు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎన్.సేతు మాట్లాడుతూకరాటే అభ్యసన ద్వారా శారీరక, మానసిక దృఢత్వం కలుగుతుందనే విషయాన్ని నేటి యువత గ్రహించాలని పేర్కొన్నారు. కరాటేపై యువతకు స్ఫూర్తి కలిగించాలని పిలుపు నిచ్చారు. అనంతరం వివిధ క్యాటగిరిలో ప్రతిభ కనబరిచిన కరాటే మాస్టర్లకు ఘనంగా సన్మానించారు. డాక్టర్ ఏ.ఆర్. సురేష్ మాట్లాడుతూ కరాటే అభివృద్ధి కోసం మహాగురు సోకే సార్ అనంతన్ చేస్తున్న కృషిని కొనియాడారు. ప్రభుత్వం కరాటే మాస్టర్లకు చేయూత ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో సీనియర్ కరాటే మాస్టర్లు టి.మహేశ్వర్, షేక్ మిస్బా, కరాటే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. అనంతరం కరాటే విద్యార్థులతో కలిసి డాక్టర్ ఏ.ఆర్ సురేష్ వెలుగు వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# జూదం, ఆన్లైన్ బెట్టింగ్ లపై చర్యలు తీసుకోవాలి

### డియస్పి కి వినతి
### మదనపల్లి డివిజన్ మాజీ సైనికుల సంఘం అధ్యక్షుడు కంచర్ల శ్రీనివాసులు నాయుడు

మదనపల్లి అక్టోబర్ 15, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ఆన్లైన్ బెట్టింగుల పైన చర్యలు చేపట్టాలని మదనపల్లి డివిజన్ మాజీ సైనిక సంఘం అధ్యక్షులు కంచర్ల శ్రీనివాస్ నాయుడు డియస్పి కొండయ్య నాయుడు కి వినతి పత్రం అందజేశారు. మంగళవారం డియస్పి కార్యాలయం లో గ్రామీణ పట్టణ ప్రాంతాలనే తేడా లేకుండా విస్తరిస్తున్న క్రికెట్, గుర్రపు స్వారీ, పేకాట, ఫుట్బాల్ మరియు ఆన్లైన్ జూదము విస్తరించి అనేకమంది యువత ప్రాణాలు కోల్పోతున్నారని డియస్పి దృష్టికి తీసుకు వచ్చారు. యువత, నిరుద్యోగులు, చిరుద్యోగులు ఆన్లైన్ బెట్టింగ్ అలవాటు పడి, ఆ విష వలయం నుండి బయటకు రాలేక అనేక రకాల చెడు అలవాట్లకు లోనై, ఆర్థికంగా నష్టపోయి, అప్పుల పాలై చాల కుటుంబాల్లో అప్పులు తీర్చలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని గుర్తు చేశారు. ఆన్లైన్ బెట్టింగ్ పైన సైబర్ వ్యవస్థను పటిష్టంగా అమలు చేసి వీటిని అరికట్టాలని డిమాండ్ చేశారు. మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్ధాలపై,ఆన్లైన్ బెట్టింగ్ నష్టాల పైన అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు. ఈ విషయాలను ఉన్నత స్థాయి




అధికారుల దృష్టికి తీసుకెళ్లి రాష్ట్రవ్యాప్తంగా ఆన్లైన్ బెట్టింగ్ లను నిరోదించాలని కోరారు. ఆన్లైన్ బెట్టింగ్ వ్యవహారాలు శృతి మించితే అరికట్టడం చాలా కష్టమన్నారు. ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో నూ యువతకు ఆన్లైన్ బెట్టింగ్ వలన కలిగే నష్టాలను కరపత్రాలు, ప్రసార మాధ్యమాల ద్వారా అవగాహన కల్పించి దాన్ని మొగ్గలోనే తుంచి వేసి సమాజాన్ని పట్టిపీడిస్తున్న రుగ్మతల నుండి కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె మాజీ సైనిక సంఘం అధ్యక్షులు కంచర్ల శ్రీనివాసుల నాయుడు, మదనపల్లి మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ సహజీవన్ బాబు, మాజీ సైనిక సంక్షేమ సంఘం జనరల్ సెక్రెటరీ వెంకటస్వామి , రమేష్ నాయుడు, బద్రి, సద్దల చక్రపాణి, భాస్కర్ లు పాల్గొన్నారు.

# స్ఫూర్తి ప్రదాత ఏ.పి.జె. అబ్దుల్ కలామ్

### శాంతినగర్ లో మిస్సైల్ మ్యాన్ అబ్దుల్ కలాం జయంతి వేడుకలు
### ముఖ్యఅతిథిగా పాల్గొన్న రైటర్స్ అకాడమీ చైర్మన్ వి వి రమణమూర్తి

(విశాఖపట్నం.అక్టోబర్15,తరణం ప్రతినిధి)భారత దేశపు మాజీ రాష్ట్రపతి మరియు శాస్త్రవేత్త ఏ.పి.జె.అబ్దుల్ కలామ్హౌజయంతి కార్యక్రమం మంగళవారం విశాఖ స్థానిక జీవీఎంసీ 52 వ వార్డు శాంతినగర్ లో విశాఖపట్నం అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ అధినేత షేక్ ఖాసీమ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రైటర్స్ అకాడమీ చైర్మన్ వి.వి.రమణమూర్తి ముందుగా అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.అనంతరము బాల బాలికలకు స్థానికులకు మిఠాయిలు పంచిపెట్టారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి వివి రమణమూర్తి మాట్లాడుతూ భారత రాష్ట్రపతి పదవికి ముందు, రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ,హౌభారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థహౌ(ఇస్రో-)లో ఏరోస్పేస్ ఇంజనీర్ గా పనిచేశాడు.భారతదేశపు మిస్సైల్ మ్యాన్ గా పేరుగాంచాడు.కలామ్ ముఖ్యంగాహౌబాలిస్టిక్ క్షిపణి, ప్రయోగ వాహన సాంకేతికత అభివృద్ధికి కృషిచేశాడు.1998లో భారతదేశహౌ పోఖ్రాన్-హౌ అణు పరీక్షలలో కీలకమైన, సంస్థాగత,సాంకేతిక, రాజకీయ పాత్ర పోషించాడు. 2002




రాష్ట్రపతి ఎన్నికలలోహౌభారతీయ జనతా పార్టీహౌతన్ని అభ్యర్థిగా ప్రతిపాదించగా,ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపింది.ఆ ఎన్నికలలో వామపక్షాలు బలపరిచినహౌలక్ష్మీ సెహగల్హౌపై గెలిచాడు.కలామ్ తన పుస్తకంహౌఇండియా 2020హౌలో 2020 నాటికి భారతదేశాన్ని ఒక అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి అభివృద్ధి ప్రణాళికలు సూచించాడు. భారతదేశపు అత్యున్నత పౌర పురస్కారమైనహౌభారతరత్నతో సహా అనేక ప్రతిష్ఠాత్మక అవార్డులను అందుకున్నరన్నారు. నాటి యువతకు ఆదర్శంగా నిలిచి ఎన్నో సాంకేతిక పరిశోధనల్లో ఆయన కీలకంగా నిలిచారన్నారు.కార్యక్రములో మాధవధార సెంటర్ ప్రజాపిత బ్రహ్మకుమారిస్ బి కే పూర్ణచంద్రరావు ఇబ్రహీం స్థానికులు మహిళలు పాల్గొన్నారు.

# బొందలకుంట , శెట్టివారిపల్లె,రైతు సేవా కేంద్రాల్లో పంట నమోదు సామాజిక తనిఖీ గ్రామ సభలు

### -మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకటకృష్ణారెడ్డి.

ముద్దనూరు అక్టోబర్ 15 (తరణం విలేఖరి)ముద్దనూరు మండలంలోని బొందలకుంట శెట్టివారిపల్లె రైతు సేవా కేంద్రాల్లో ఈ పంట నమోదు కు సంబంధించి సామాజిక తనిఖీ కి కొరకు గ్రామ సభలు ఏర్పాటు చేసి సమావేశాలు నిర్వహించి నట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి.వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో ఆయా గ్రామాల్లో సాగు చేసిన ఖరీఫ్ 2024 పంట నమోదు వివరాలు రైతుల జాబితాను రైతుల సమక్షంలో ప్రదర్శించి నట్లు వ్యవసాయ అధికారి తెలిపారు.ఈ తుది జాబితాలో రైతుల వివరాలు కానీ సాగు వివరాలు గానీ ఏవైనా తప్పులు దొర్లి ఉంటే సిబ్బందికి తెలిపి సరి చేసుకోవచ్చును అని తెలిపారు. అలాగే పంట నమోదు జాబితా లో ఏవైనా అభ్యంతరాలు ఉంటే నిరభ్యంతరంగా పిర్యాదు చేస్తే వాటిని పరిశీలించి జాబితా నుండి తొలగిస్తామని తెలిపారు.ప్రతి రైతు సాగు చేసిన పంటలను పరిశీలించి పంట నమోదు చేసి ,ఈ కేవైసి పూర్తి చేసి ఆయా గ్రామాల రైతుల సమక్షంలో తుది జాబితా విడుదల చేయడం జరిగింది అని తెలిపారు. రైతుల వివరాలు ఏవైనా తప్పులు ఉంటే



వెంటనే సరిదిద్దుకోవాలని తెలిపారు.ప్రతి రైతుకు పారదర్శకంగా, నిష్పక్షపాతముగా పంట నమోదు సిబ్బంది చేసారని తెలిపారు. ఈ గ్రామ సభల్లో బొందలకుంట గ్రామ సర్పంచ్ బసవయ్య ,శెట్టివారిపల్లె మంగపట్నం గ్రామ నాయకులు యూ.లక్ష్మీ నారాయణ, వెంకట రామణారెడ్డి ఆయా గ్రామాల రైతు సేవా కేంద్రాల సిబ్బంది టి.ప్రశాంత్ కుమార్, యమ్.రాధ అలాగే గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ప్రపంచం మెచ్చిన భారత రత్నం

### - మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా ఏ పి జె అబ్దుల్ కలాం
### - ఎమ్మెల్యే షాజహాన్ బాషా

మదనపల్లి అక్టోబర్ 15, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) అణుపితామహుడిగా నిలిచిన మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం అని మదనపల్లి శాసన సభ్యులు షాజహాన్ బాషా అన్నారు. మంగళవారం ఆయన జయంతి ని పురస్క రించుకొని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఆయన విగ్రహానికి పూల మాల వేసి నివాలులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం మనవతావాది, స్ఫూర్తి ప్రదాతగా ఆయన అలంకరించిన పదవులకు వన్నె తీసుకు వచ్చారని కితాబు నిచ్చారు. దేశం గర్వించ దగ్గ శాస్త్రవేత్త గొప్ప మేధావి, క్షిపణి పితామహుడు, భావితరాలకు మార్గదర్శి, భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం స్ఫూర్తి దేశానికే ఆదర్శమన్నారు. ఆయన అడుగు జాడల్లో అందరం పయనిస్తూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే నిజమైన నివాళి అన్నారు. అనంతరం ఉన్నత పాఠశాల లో విద్యార్థులు మధ్యాహ్న భోజనాలు చేయడానికి తలపెట్టిన డైనింగ్ హాల్ నిర్మాణం పనులను పరిశీలించారు. త్వరిత గతిన, నాణ్యత లో రాజీ పడకుండా పనులు






పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే పాఠశాల లో మౌలిక వసతులపై ఆరా తీశారు. డైనింగ్ హాల్ నిర్మాణం పూరైతే ఏకకాలంలో వందలాదిమంది విద్యార్థులు బాలికలు బాలురు వేరువేరుగా కూర్చుని భోజనం చేసి వేసులు బాటు కలుగు తుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎస్ఎం రఫీ, రామకృష్ణ, సంఘం శ్రీనివాసులు, మల్లికార్జున నాయుడు, ఎమ్ ఎన్ నాయుడు,నాగార్జున బాబు, వేమయ్య, శేఖర్, పాఠశాల ప్రధానో పాధ్యాయులు సుబ్బారెడ్డి, మహబూబ్ ఖాన్ లు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ లక్ష్యంగా బిజెపి సభ్యత్వం

### పోతు గుంట రమేష్ నాయుడు

రాజంపేట.అక్టోబర్. 15(తరణం ప్రతినిధి) రాజంపేటలోని వివిధ ప్రాంతాల్లో బిజెపి ఆధ్వర్యంలోమంగళవారం వికసిత్ భారత్ లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆన్లైన్ ద్వారా రాజంపేట ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అభిమానులకు ఇవ్వడం జరిగిందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల జిల్లా ఇన్చార్జ్ పోతుగుంట రమేష్ నాయుడుఅన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రతి 6 సంవత్సరాలకు ఒకసారి జరుగుతుందని, అందులో భాగంగా దేశవ్యాప్తంగా బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.రాజంపేట అసెంబ్లీలో ఇప్పటికే సుమారు 15 వేల మందికి సభ్యత్వ నమోదు చేయడం జరిగిందని అన్నారు. ప్రజలు బిజెపి పట్ల ఆకర్షితులై బిజెపి సభ్యత్వం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఆన్లైన్ ద్వారా తీసుకుంటున్నారని ఆన్నారు. నరేంద్ర మోడీ 2047 వికసిత్ భారత్ లక్ష్యంగా పనిచేస్తున్న సందర్భంగా వారికి మద్దతుగా అధిక సంఖ్యలో



మనందరం సభ్యత్వం తీసుకొని మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి. హరిప్రసాద్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి వివి రమణ, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.సూర్యచంద్ర, బిజెపి మాజీ మండల అధ్యక్షురాలు ప్రభావతి, బిజెపి నాయకులు పవన్, శ్రీనివాసులు, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా - అబ్దుల్ కలామ్

### - చింతరాజుపల్లి హరిజనవాడ ఉపాధ్యాయుడు బల్లపాల ప్రభూషణ



ఒంటిమిట్ట అక్టోబర్ 15 తరణం విలేఖరి శాస్త్రవేత్తగా,రాష్ట్రపతిగా దేశానికి విశేష సేవలు అందించిన మహనీయుడు అబ్దుల్ కలాం అని ఒంటిమిట్ట మండలం చింతరాజు పల్లి హరిజనవాడ పాఠశాల ఉపాధ్యాయులు బల్లపాల ప్రభూషణ అన్నారు. అబ్దుల్ కలాం చిత్రపటానికి పుష్ప మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ కలాం1969లో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థలో (ఇస్రో) చేరి, ఇస్రో మొట్టమొదటి స్వదేశీ ఉపగ్రహ ప్రయోగ వాహనం ఎస్ ఎల్ వి - 111 తయారీలో పనిచేసారన్నారు. 1980 జూలైలో ఈ వాహనం రోహిణి ఉపగ్రహాన్ని భూమి దగ్గర కక్ష్యలో విజయవంతంగా చేర్చిందన్నారు. ఎస్ ఎల్ వి -111 పరీక్ష విజయం తరువాత తనను కలవాల్సిందిగా ఇందిరాగాంధీ సతీశ్ ధావన్ ను పిలిచినప్పుడు, ఆయనతో పాటు వెళ్ళిన వారిలో అబ్దుల్ కలామ్ కూడా ఒకరు. మొదట ఈ ఆహ్వానం వచ్చినప్పుడు కలామ్ భయపడ్డారు. 'నాకు బూట్లు లేవు, కేవలం చెప్పులు మాత్రమే ఉన్నాయి. ఎలా రావాలి..?' అని సతీశ్ ధావన్ ను అడగగా.. ఆయన 'మీరు ఇప్పటికే విజయాన్ని ధరించి ఉన్నారు., కాబట్టి ఎటువంటి సందేహాలు పెట్టుకోకుండా వచ్చేయండి' అని అన్నాడు.ఇస్రోలో పనిచేయడం తన జీవితంలో అతిపెద్ద విజయాల్లో ఒకటిగా పేర్కొన్నారు. అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలామ్ తమిళనాడు రాష్ట్రంలోని రామేశ్వరంలో 1931, అక్టోబరు 15 న జన్మించారు. తండ్రి జైనులబ్దీన్, పడవ యజమాని. తల్లి ఆషియమ్మ గృహిణి. పేద కుటుంబం కావటంతో కుటుంబ అవసరాల కోసం కలామ్ చిన్న వయసులోనే పని చేయడం ప్రారంభించారు. పాఠశాల విద్య పూర్తి



చేసిన తర్వాత, తన తండ్రికి ఆర్థికంగా చేదోడువాదోడుగా ఉండటానికి వార్తా పత్రికలు పంపిణీ చేసేవారు.పాఠశాలలో సగటు మార్కులు వచ్చినప్పటికీ నేర్చుకోవటానికి తపన పడేవారు. ఎక్కువ సమయం కష్టపడేవారు. రామనాథపురం స్క్వార్ట్జ్ మెట్రిక్యులేషన్ స్కూల్ లో తన పాఠశాల విద్య పూర్తి చేశాక, కలామ్ తిరుచిరాపల్లి లోని సెయింట్ జోసెఫ్స్ కళాశాలలో చేరి, 1954 లో భౌతికశాస్త్రంలో పట్టా పొందారు. అప్పట్లో ఈ కళాశాల మద్రాస్ విశ్వవిద్యాలయం అనుబంధ సంస్థగా ఉండేది. ఈ కోర్సుపై అతనికి కోర్సు పూర్తి అయ్యేవరకు మక్కువ కలగలేదు. నాలుగు సంవత్సరాలు ఈ కోర్సు చదివినందుకు తరువాత చింతించారు. 1955లో మద్రాసులో ఏరోస్పేస్ ఇంజనీరింగులో చేరారు. కలామ్ సీనియర్ తరగతి ప్రాజెక్ట్ పనిచేస్తుండగా, పురోగతి లేకపోవడంతో డీన్ అసంతృప్తి చెంది ప్రాజెక్ట్ తదుపరి మూడు రోజుల్లో పూర్తి చేయకపోతే తన ఉపకారవేతనం రద్దుచేస్తాను అని బెదిరించారు. ఇచ్చిన గడువులో కష్టపడి పని పూర్తిచేసి డీన్ యొక్క మెప్పు పొందారు. భారత దేశం అనేక క్షిపణులను విజయవంతంగా ప్రయోగించడంలో కలాం విశేష కృషి చేశారు.అందుకే ఆయనను మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా అని పిలుస్తారు.కలామ్ రాజకీయంగా భారత దేశం అంతర్జాతీయ సంబంధాలలో మరింత దృఢమైన నిర్ణయాలు తీసుకుని నిర్ణయాత్మక పాత్ర పోషించాలని కోరుకున్నారు. తాను సుదీర్ఘ కాలం కృషి చేసి అభివృద్ధి చేసిన అణ్వాయుధ కార్యక్రమం, కాబోయే ప్రపంచ ప్రబల శక్తిగా భారతదేశ స్థానాన్ని సుస్థిరం చేసే సాధనాల్లో ఒకటిగా అతను భావించారు. అతను భారత దేశపు యువతను వెన్ను తట్టి ప్రోత్సహించే ఉద్దేశంతో పాఠకుల్ని ఉత్తేజితుల్ని చేసే తన ఆత్మ కథ వింగ్స్ ఆఫ్ ఫైర్ లాంటి పుస్తకాలు అనేకం వ్రాశారు.ఆయనకు పిల్లలంటే చాలా ఇష్టం.2015 జులై 27న ఆయన తుదిశ్వాస విడిచారని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పల్లె పండుగ -ప్రగతికి అండ

### -10 లక్షల రూపాయలు నిధులతో సిసి రోడ్లు డ్రైనేజ్ కాలువలు నిర్మాణం
### ఎమ్మెల్యే సునీల్ కుమార్

నెల్లూరు అక్టోబర్ 15(తరణం బ్యూరో )పల్లె పండుగ - ప్రగతికి అండ కార్యక్రమం ద్వారా నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి శ్రీకారం చుట్టడం జరిగిందని ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ తెలిపారు. గూడూరు మండల పరిధిలోని కొండాగుంట గ్రామంలో సి సి రోడ్లు, డ్రైనేజ్ కాలువల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. అలాగే వెంకటేశుపల్లి గ్రామంలో 10 లక్షల వ్యయంతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించింది. ఈ క్రమంలో భాగంగా గత ఆగస్టు నెలలో గ్రామ సభలు నిర్వహించి.. గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను నిర్ణయించడం జరిగింది. ఈ నేపద్యంలోనే గ్రామ సభల్లో ఎంపిక చేసిన అభివృద్ధి పనులను పల్లె పండుగ కార్యక్రమం ద్వారా ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఎమ్మెల్యేల అద్వర్యంలో సోమవారం నుండి మొదలయ్యాయి. ఇందులో భాగంగా ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్.. గూడూరు మండల పరిధిలోని కొండాగుంట గ్రామంలోని అరుందతీయ వాడలో పది లక్షల రూపాయల నిధులతో సీ సీ రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణానికి ప్రారంభోత్సవం చేశారు.అలాగే వెంకటేశు పల్లిలో కూడా శంకుస్థాపనలు జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ.. గ్రామాల



అభివృద్ధికి గ్రామసభలు ద్వారా ఎంపిక చేసిన పనులను ప్రారంబించి నిర్ణీత గడువులోగా వాటిని పూర్తి చేసే విదంగా పల్లె పండుగ కార్యక్రమం రూపొందించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చడం జరుగుతుందని పేర్కొన్నారు. తీవ్ర అనారోగ్యంతో బాదపడుతూ ఆసుపత్రులలో వైద్య సేవలు పొందుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నిదులు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని, అవసరమైన వారు ఎమ్మెల్యే కార్యాలయాన్ని మరియు స్థానిక నాయకులను సంప్రదించాలని ఆయన వివరించారు. ఇంకా మరికొందరు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యకుడు వెంకటేశ్వర్లు రాజు, టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు,కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధికి 19 లక్షలు విరాళం

**- మిట్స్ కరెస్పాండెంట్ డాక్టర్ యన్ విజయ భాస్కర్ చౌదరి**



మదనపల్లి అక్టోబర్ 15, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ కళాశాల వారు విజయవాడ వరద బాధితుల కోసం కళాశాల లోని అధ్యాపకులు మరియు యాజమాన్యం కలిసి 19 లక్షల రూపాయలను విరాళం గా సీఎం సహాయనిధికి అంద జేశారు. కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ డాక్టర్ యన్. విజయ భాస్కర్ చౌదరి తాడేపల్లి లోని క్యాంపు కార్యాలయం లో మానవ వనరులు అభివృద్ధి, ఐటీ ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్ శాఖ మంత్రి నారా లోకేష్ కు చెక్కు ను అందజేశారు. కళాశాల యాజమాన్యం మరియు అధ్యాపకులు తమవంతు సహాయంగా వరద బాధితుల సహాయార్థం అందిచినట్లు కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ యన్. విజయ భాస్కర్ చౌదరి తెలిపారు.

# ఎన్నికల హామీలు నెరవేర్చడానికి కట్టుబడి ఉన్నాం

**- కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డి, రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డి.**



- కడప అక్టోబర్ 15 - (తరణం విలేఖరి),తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నామని కడప ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డి, రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్ప గారి శ్రీనివాసులు రెడ్డిలు తెలిపారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కడప నగరంలో మంచి నీటి సమస్య ఎక్కువగా ఉండటంతో వాటర్ గండిలో పైప్ లైన్ లు సరిగా లేవని బ్రిటిష్ కాలంలో వేసిన పైపులైన్లతో మంచినీటి సరఫరా జరుగుతుందని వారు తెలిపారు. 30 కోట్ల ఖర్చుతో "ట్రీట్ మెంట్ ప్లాంట్" ను ప్రణాళికలతో సహా1 వాటర్ సప్లై నిర్మాణానికి ప్రతిపాదనలను సిద్ధం చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని ఆమె తెలిపారు. చిన్న వాన పడినా నగర రోడ్లపై నీరు నిలుస్తుందని దానికోసం నగరంలో 22 డ్రైనేజీ కాలవల నిర్మాణాలను పూర్తి చేయడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. రెడ్డప్ప గారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూకడపలో 2400 టిడ్కో ఇళ్ళ నిర్మాణాలు పూర్తయి ఉన్నాయని రోడ్లు, కరెంటు ,డ్రైనేజీ వంటిమౌలిక వసతులను కల్పించి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఇవ్వడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని వారు తెలిపారు.

# మద్యం పాలసీ" పై టిడిపి అత్యుత్సాహం

**- కమలాపురం నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ పోచిమరెడ్డి రామాంజల్ రెడ్డి .**




కడప అక్టోబర్ 15 - ( తరణం విలేఖరి),తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ పథకాలను పక్కనపెట్టి మద్యం పాలసీ పై అత్యుత్సాహం చూపుతున్నారని కమలాపురం నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ పోచిమ రెడ్డి రామాంజల్ రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక వైసిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిత్యవసర సరుకులు పై అధిక భారం మోపుతూ మద్యం పాలసీకి సంబంధించిన వాటిపై సరసమైన ధరలను ఇస్తామని చెప్పడం ఎంతవరకు సమంజసం అని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్యం పై దృష్టి సారించే పౌష్టిక ఆహారాన్ని అందిస్తూ, చిత్తశుద్ధితో పనిచేస్తే వైసిపి పార్టీ హర్శిస్తుందని ఆయన తెలిపారు. ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలను చేయాలని ఆయన హితువు పలికారు. ఈ మద్యం పాలసీలను ఏర్పాటు నాయకుల జేబులను నింపేందుకే గాని ప్రజల కోసం కాదని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు జీయన్ భాస్కర్ రెడ్డి, చీర్ల సురేష్ యాదవ్ ,నారాయణరెడ్డి వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# హత్య కేసులో నిందితుడు అరెస్ట్

**సీఐ కిషోర్ బాబు**



నెల్లూరు అక్టోబర్ 15(తరణం బ్యూరో )చిల్లకూరు మండలం తొణుకుమాల సమీపంలో ఇటీవల జరిగిన హత్య కేసులో నిందితుడు అంకయ్య లొంగిపోయినట్లు సీఐ కిషోర్ బాబు తెలిపారు.చిల్లకూరులోని పోలీస్ స్టేషన్ లో నిందితుడ్ని మీడియా ముందు ప్రవేశ పెట్టారు.అనంతరం హత్య కేసు వివరాలను ఆయన వెల్లడించారు.చిల్లకూరు మండలంలోని తొణుకుమాల సమీపంలో ఇటీవల వెంకటేశ్వర్లు అనే వ్యక్తి హత్యకు గురయ్యాడు..ఈ కేసులో నిందితుడు పోలీసులకు లొంగిపోవడంతో చిల్లకూరులోని పోలీస్ స్టేషన్ లో సీఐ కిషోర్ బాబు మీడియా సమావేశం నిర్వహించి నిందితుడ్ని ప్రవేశపెట్టారు.హత్య కేసు వివరాలను ఆయన వెల్లడించారు.దక్కిలి మండలం దగ్గవోలు గ్రామానికి చెందిన అంకయ్య,అతడి భార్య లక్ష్మమ్మ..సైదాపురం బీసీ కాలనీకి చెందిన వెంకటేశ్వర్లు,అతని భార్య సుబ్బమ్మలు చిల్లకూరు మండలంలోని తొణుకుమాల సమీపంలో అరుణమ్మకు చెందిన మామిడి తోటలో కూలి పనులు చేసుకుని జీవనం సాగించేవారు.మద్యానికి బానిసై జల్సాలకు అలవాటు పడ్డ వారు పొలాల్లో ఉన్న విద్యుత్ మోటార్ల వైర్లను చోరీ చేసి విక్రయించేవారు.గత నెల తొమ్మిదో తేదీ రాత్రి మోటారు చోరీ చేసి,అందులోని వైరును పంచుకునే విషయంలో అంకయ్య,వెంకటేశ్వర్లుకు మధ్య వివాదం ఏర్పడింది.మాటా మాటా పెరగడంతో గడ్డపారతో అంకయ్య దాడి చేయడంతో.. వెంకటేశ్వర్లు అక్కడికక్కడే మృతి చెందాడు.వెంకటేశ్వర్లు మృతదేహాన్ని మామిడి తోటకు సమీపంలో ఉన్న తెలుగు గంగ కాలువ కట్టపై పూడ్చిపెట్టి అంకయ్య పరారయ్యాడు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.నిందితుడు అంకయ్య స్దానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద సోమవారం అధికారుల సమక్షంలో లొంగిపోయినట్లు సీఐ కిషోర్ బాబు వివరించారు.ఈ సమావేశంలో ఎస్ఐ సురేష్ బాబు,ఐడి పార్టీ హెడ్ కానిస్టేబుల్ రాజు,సిబ్బంది విష్ణు,సర్దార్,బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ ధను కొండ గంగమ్మ దేవత ఊరేగింపు

**ఆలయం లో పూజలు హెూమాలు అన్న దానం**



మదనపల్లి అక్టోబర్ 15, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మదనపల్లె మండలం బసినికొండ గ్రామ పంచాయతీ కస్పా నిమ్మనపల్లి రోడ్డు నందు వెలసిన శ్రీ ధను కొండ గంగమ్మ దేవత ఊరేగింపు కేరళ వాయిద్యాలు, బళ్ళారి డ్రమ్స్, చెక్క భజనలతో కన్నుల పండుగగా జరిగింది.ఇందులో భాగంగా ఆలయం లో మంగళ వారం ప్రాతః పూజ, విగ్రహ శుద్ధి, మహాస్నపనం, శిఖర కలశ ప్రతిష్ఠ, అగ్ని ప్రతిష్ఠ, శ్రీ మహాగణపతి హెూమం, దుర్గా హెూమం, మహా మంగళ హారతి, తీర్థ ప్రసాద వినియోగం, విగ్రహ ధాన్యాధివాసం, సాయం పూజ, మహాకాళీ, మహాలక్ష్మీ, మహా సరస్వతి హెూమాదులు, శయ్యాది వాసం, వేదస్వస్తి, మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం కొనసాగాయి. గ్రామ దేవత ఊరేగింపు కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్ ,రామాచార్ల పల్లి యుగంధర్, కోట వారి పల్లి వేణు, రాజంపేట పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి పూల మురళి, పద్మనాభం ,మేస్త్రి రమణ, విక్రమ్, మేస్త్రి హరి మరియు పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొని అమ్మ వారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి కృపా కటాక్షానికి పాత్రులు అయ్యారు.అలాగే బుధవారం విగ్రహ ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠ, నేత్రోన్మీలనం, కళాన్యాసం, శాంతి హెూమాలతో మహా పూర్ణాహుతి, మహా మంగళహారతి, తీర్థ ప్రసాద వినియోగం జరుగుతాయని ఆలయ కమిటీ తెలిపింది. కావున స్థానిక ప్రజలు, భక్తులు ఈ వేడుకల్లో పాల్గొనాలని కోరారు.

# మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం కు ఘన నివాళులు

**జనసేన పార్టీ నాయకులు**



రాజంపేట.అక్టోబర్. 15(తరణం ప్రతినిధి) భారతదేశ ప్రగతికి బాటలు వేసిన మహా మనిషి ప్రఖ్యాత శాస్త్రవేత్త మాజీరాష్ట్రపతి భారతరత్న డాక్టర్ అవుల్ పకీర్ జైనూలబ్దీన్ అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా మంగళవారం రాజంపేట జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ నాయకులు ఘన నివాళులు అర్పించారు.ఉమ్మడి కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం రాజంపేట జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ పార్లమెంట్ సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాస రాజు ఆదేశాల మేరకు ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగిందని మాజీ జడ్పీటిసి,జనసేన నాయకులు యల్లటూరు శివరామరాజు తెలిపారు.ఈ సందర్భంగా శివరామరాజు మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం గొప్పతనాన్ని కుడియేడారు. ఆయన 3 పాంట్లు,6 షర్టులు,3 సూట్లు,1 వాచ్,2500 పుస్తకాలు, సైంటిస్ట్స్ కమ్యూనిటీ బెంగళూరు వారు ఆయనకు ఎప్పుడో ఇచ్చిన ఒక ఇల్లు,ఇంచుమించు సున్నా బ్యాంకు బ్యాలెన్స్,దాదాపు 144 కోట్ల భారతీయుల ప్రేమాభిమానాలు పొందిన గొప్ప నాయకుడు అన్నారు ఇలాంటి వారి గొప్పదనాన్ని ఏమని వర్ణించగలమని,వారి స్ఫూర్తిని మరింతమందికి తెలియజెప్పి,వారి దారిలో కొందరైనా నడిస్తే అదే మనం వారికి ఇవ్వగలిగే సరైన నివ్వాలలుఅని అన్నారు.నిగర్వి ,నిరాడంబరుడు, అపరమేధావి ,మాజీరాష్ట్రపతి ,భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం గారి 93వ జయంతిలి సందర్భంగా భారతదేశ పౌరుడిగా రాజంపేట జనసేన పార్టీ తరపున ఘన నివాళులర్పిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సమ్మెట శివప్రసాద్, (ఎక్స్ సర్పంచ్), నారదాసు రామచంద్ర, చిట్టే భాస్కర్, కట్టారు బాబు, మౌళ,పివిఆర్ కుమార్, గాజుల చిన్న కుళాయప్ప, వినోద్ వర్మ, అమీర్, బాలాజీ, చింతల శివ, సాయి మరియు తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు, కార్యక్రమములో పాల్గొన్న ఎమ్మెల్యే





కమలాపురం, అక్టోబర్ 15(తరణం విలేకరి) వీరపునాయుని పల్లె మండలం లోని ఉ రుటూరు పంచాయతీలో పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమములో భాగంగా ఊరుటూరు గ్రామ పంచాయితీలో మంగళవారము 20 లక్షల రూపాయలతో సీసీ రోడ్లపనులకు ఎమ్మెల్యే పుత్తా క్రిష్ణ చైతన్య రెడ్డి శంకుస్థాపన చేశారు.కేవలం సీసీ రోడ్లు మాత్రమే వెయ్యడం వల్ల వర్షపు నీరు మరియు డ్రైనేజీ నీరు రోడ్ల మీద నిలబడి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తాయని కావున, వాటితో పాటు డ్రైనేజీ కాలువలను కూడాఒక్కేసారివెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పని వర్కర్స్ తో మాట్లాడుతూ మీరు చేసిన పనుల వల్లే రోడ్లకు మరియు గోకులం షెడ్లకు ఈ నిధులు వచ్చాయని, ఇంతక ముందు కూడా నిధులు వచ్చేవి అని కానీ, వాటిని వేరే పనులకుఉ పయోగించేవారని, ఈ సారి అలా కాకుండా ఎక్కడి నిధులు అక్కడే ఉపయోగించి అభివృద్ధి చెయ్యాలనే మంచి ఉద్దేశ్యముతో ప్రభుత్వం ముందుకు వెళుతోంది అని, ఇంకా ఎక్కువ మంది ఉపాధి హామీ పనులకు వెళ్తే ఇంకా నిధులు ఎక్కువ వస్తాయని ఎమ్మెల్యే తెలియజేశారు.డ్వాక్రా సంఘాల మహిళల విజ్ఞప్తి మేరకు డ్వాక్రా మీటింగులు పెట్టుకోవడానికి సచివాలయ భవనాల్లో లేదా పాత సచివాలయ భవనాని కానీ పరిశీలించి ఏర్పాటు చెయ్యాలని అధికారులనుఆదేశించారు. స్థానిక మహిళల కంప్లయింట్ మేరకు వీదిలో నీరు నిలబడుతున్న చోట, కొత్త రోడ్లతో పాటు వాటినికూడామరమ్మత్తుచెయ్యాలనిఅధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో మండల ప్రభుత్వ అధికారులు, గ్రామ పంచాయితీ ప్రజలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాలల బంద్

### ప్రభుత్వం వెంటనే ఫీజులు చెల్లించాలి
### ప్రిన్సిపాల్ సతీష్ రెడ్డి






నిర్మల్ (ఖానాపూర్) అక్టోబర్ 15(తరణం బ్యూరో ) గత మూడు సంవత్సరాల గా కాలేజీలకు రావలసిన బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ స్కాలర్షిప్ బకాయిలు పెండింగ్లో ఉ ండడంతో తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ పీజీ కాలేజ్ మేనేజ్మెంట్ అసోసియేషన్ పిలుపుమేరకు నిర్మల్ జిల్లా ప్రైవేట్ కళాశాలలో పీజీ కాలేజీలు నిరవధిక బంద్ పాటిస్తున్నట్లు ఖానాపూర్ ఎస్ ఆర్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ సతీష్ రెడ్డి తెలిపారు స్కాలర్షిప్ల బకాయిలతో కాలేజీలను నిర్వహించలేక అధ్యాపకులకు జీతభత్యాలు , భవనాలకు అద్దె , కరెంటు బిల్లులు చెల్లించలేక ఆర్థిక భారంతో సతమవుతమవుతున్నామన్నారు బకాయిలు చెల్లించలని యాజమాన్య సంఘాలు గత మూడు సంవత్సరాల నుండి అనేకసార్లు పలు ప్రభుత్వాన్ని,మంత్రులను, సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్లను కలిసి వినతి పత్రాలు ఇవ్వడం జరిగిన,ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదన్నారు విధిలేని పరిస్థితులలో యాజమాన్య సంఘాలు కళాశాలల బందుకు పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు బంధు పిలుపుకు ఆయా యూనివర్సిటీలకు సంబంధించిన రిజిస్ట్రార్లకు రాతపూర్వకంగా వినతి పత్రం ఇవ్వడం జరిగిందని సతీష్ రెడ్డి వివరించారు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ల బకాయిలు విడుదల అయ్యేవరకు నిరవధికంగా ఈ బందును పాటిస్తున్నట్లు జిల్లాలోని అన్ని ప్రైవేటు డిగ్రీ కళాశాల యాజమాన్యాలు నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు మా కళాశాల ఆర్థిక సంక్షోభాన్ని అర్థం చేసుకొని గౌరవ పోషకులు విద్యార్థులు ప్రజలు సహకరించ కోరారు ఇప్పటి కైనా ప్రభుత్వం మా ప్రైవేట్ కళాశాల ఆర్థిక స్థితిగతులు అర్థం చేసుకొని వెంటనే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ బకాయిలను విడుదలచేయాలనీఎస్ ఆర్ ప్రైవేట్ కళాశాల ప్రిన్సిపాల్ సతీష్ రెడ్డి కోరారు

## నిలం మధు ముదిరాజ్ ను మర్యాద పూర్వకంగా కలిసిన..బీసీ సంఘం నాయకులు



పఠాన్ చేరు, అక్టోబర్ 15 (తరణం ప్రతినిధి):పఠాన్ చేరు నియోజకవర్గం బడుగు బలహీన వర్గాల ఆశ జ్యోతి తెలంగాణ ముద్దుబిడ్డబహుజన వాది మెదక్ పార్లమెంట్ కంటోస్టేడ్ ఎంపీ నిలం మధు ముదిరాజ్ నీమర్యాదపూర్వకంగా కలిసిన బీసీ నాయకులు దసరా పండుగా సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ బీసీ ఉద్యమ నేత ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ ఆధ్వర్యంలో సీనియర్ జర్నలిస్ట్ నవతెలంగాణ రిపోర్టర్ నరసింహులు ముదిరాజ్, బీసీ ఉద్యమ నేత నర్సింగ్ ముదిరాజ్, సుబేదార్ కృష్ణ, ఎండి మక్బుల్, సరోజినమ్మ, తదితరులు పాల్గొని నీలం మధు ముదిరాజ్ కు దసరా పండుగా శుభాకాంక్షలు తెలియజేశారు.

# డి ఎస్ సి కొత్త టీచర్లకు పోస్టింగులు



నిర్మల్ అక్టోబర్ 15(తరణం బ్యూరో )డీఎస్సీ 2024హాలా నిర్మల్ జిల్లాలో ఎంపికైన 278 మంది కొత్త టీచర్లకు అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించిహపోస్టింగులు కేటాయించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కౌన్సిలింగ్ ప్రక్రియ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్హఫైజన్ అహ్మద్ పాల్గొని ఆయా కేటగిరిలా కొత్త టీచర్లకు ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఈవో రవీందర్ రెడ్డి,సిద్ధిపద్మ తదితరులు పాల్గొన్నారు

# నిర్మల్ పోలీస్... మీ పోలీస్

### రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ షార్ట్ ఫిల్మ్ పోటీలకు
### ఆహ్వానం : జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల



నిర్మల్ అక్టోబర్ 15(తరణం బ్యూరో )పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే)ను పురస్కరించుకొని నిర్మల్ జిల్లా పరిధిలో ఔత్సహిక ఫోటోగ్రఫీ, వీడియో గ్రాఫర్లకు షార్ట్ ఫిల్మ్ కు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్మల్ జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల తెలిపారు.(పోలీస్ ఫ్లాగ్ డే) పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరిస్తూ ఈనెల 21 న వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని,ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు, పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే ఇటీవల కాలంలో తీసిన (3) ఫోటోలు మరియు తక్కువ నిడివి (3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 20వ తేదీలోపు మీ దగ్గరలోని పోలీస్ స్టేషన్ లో సంబంధిత షార్ట్ ఫిల్మ్ లోడ్ చేసిన పెన్ డ్రైవ్, 10 8 సైజ్ ఫోటోలను అందజేయాలన్నారు.ఈ క్రింది అంశాలపై పోటీలకు నామినేషన్లు పంపించాలని అన్నారు మూఢనమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన. ప్రకృతి వైపరిత్యాల్లో పోలీసుల సేవ. ఇతర సందర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలుసైబర్ నేరాలు ఈవ్టీజింగ్,ర్యాగింగ్ మత్తు పదార్థాల సేవనం, వాటి అనర్థాలు అంశాలకు సంబంధించి గత సంవత్సరం 2023 అక్టోబర్ నుండి ప్రస్తుత సంవత్సరం అక్టోబర్ నెల ఇప్పటివరకు తీసిన మూడు ఫోటోలు, షార్ట్ ఫిల్మ్ మాత్రమే పంపించాల్సి వుంటుంది. ఈ నెల 21 వ తారీఖు లోపు జిల్లా పోలీసు ప్రధాన కార్యలయం లో గల ఐటి కోర్ ఆఫీసు నందు ఇవ్వాల్సి వుంటుందని తెలిపారు. ఏమైనా సందేహాలు ఉంటె జ్యోతిమని, ఐటీ కోర్ ఎస్ ఐ మొబైల్ నంబెర్ 8712577719 కి సంప్రదించా లన్నారు సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం శ్రమించి, అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నిర్వహిస్తున్న పోటీలకు విద్యార్థులతో పాటు, ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా జిల్లా ఎస్పీ జానకి పిలుపునిచ్చారు.జిల్లాస్థాయిలో ఫస్ట్, సెకండ్, థర్డ్, వచ్చిన ఫోటోగ్రఫీ షార్ట్ ఫిలిమ్స్ ను రాష్ట్రస్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని అన్నారు రాష్ట్రస్థాయిలో గెలుపొందిన వారికి నగదు పురస్కారం అందజేయడం జరుగుతుందిఅన్నారు పోలీస్ అమరవీరుల దినోత్సవం కార్యక్రమాల్లో భాగంగా ఈ క్రింది అంశాలపై ఆన్లైన్ వ్యాసరచన పోటీలు ఉ న్నాయి కాబట్టి అందరూ వ్యాసం రాసి మెయిల్ ) కి పంపించాలి ఇంటర్మీడియట్ వరకు చదివే విద్యార్తుల కోరకు విచాక్షణతో కూడిన మొబైల్ ఫోన్ వాడకండిగ్రీ ఆపైన చదివే విద్యార్తుల కోరకుతెలంగాణా ను డ్రగ్స్ రహిత రాష్ట్రముగా తీర్చి దిద్దటంలో నా పాత్ర పైన వ్యాసాలు ఇంగ్లీష్, తెలుగు ఉర్దూ బాష లో అక్టోబర్ 20లోపు మెయిల్ కి పంపవచ్చు..ఇట్టి కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలని ఎస్పీ జానకి షర్మిల తెలి పారు

# వయోజనులందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలి

### -ఉల్లాస్ పథకం పై డిఆర్ఓ గంగాధర్ గౌడ్ అధ్యక్షతన జిల్లాస్థాయి కన్వర్జన్స్ సమావేశం
### -అక్టోబర్ 16 నుంచి 24 వరకు జిల్లాలో నిరక్షరాస్యత సర్వే
### -నవంబర్ 5 వ తేదీ నుండి ఉల్లాస్ శిక్షణ తరగతులు ప్రారంభం

వైయస్సార్ జిల్లా అక్టోబర్ 15 (తరణం బ్యూరో)నిరక్షరాస్యులైన వయోజనులందరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం లో భాగంగా ఉల్లాస్ పథకాన్ని రూపొందించినట్లు డిఆర్ఓ గంగాధర్ గౌడ్ పేర్కొన్నారు.మంగళవారం డిఆర్ఓ ఛాంబర్ లో అడల్ట్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో అండర్స్టాండింగ్ ఆఫ్ లైఫ్ లాంగ్ లర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ (యు ఎల్ ఎల్ ఏ ఎస్ ) ఉల్లాస్ పథకం పై డిఆర్ఓ గంగాధర్ గౌడ్ అధ్యక్షతన జిల్లాస్థాయి కన్వర్జెన్స్ సమావేశం జరిగింది.ఈ సమావేశంలో డిఆర్ఓ గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ... దేశంలో100 శాతం అక్షరాస్యతను సాధించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ఉల్లాస్ పథకాన్ని అమలు చేస్తున్నాయని తెలిపారు. 15 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయసు ఉండి చదువు ఆపేసిన లేదా చదువుకొని పెద్దలను గుర్తించి అక్షరాస్యతను అందించి వారికి ప్రాథమిక విద్య, డిజిటల్ విద్య, మరియు ఆర్థిక విద్యను వాలంటీర్ టీచర్ ద్వారా అందించడమే ఉ ల్లాస్ పథక లక్ష్యమని తెలిపారు.ఇందులో భాగంగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ ప్రాంతాలలోని నిరక్షరాస్యులను గుర్తించడానికి రాష్ట్రవ్యాప్తంగా 4.15 లక్షల మందిని లక్ష్యంగా పెట్టుకోగా జిల్లాలో 23,170 మంది నిరక్షరాస్యులను గుర్తించడానికి లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల మహిళలు, అంగన్వాడి ఆయాలు, హెల్పర్స్, ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేసే నైట్ వాచ్ మన్ లు,తదితరులపై దృష్టి సాధించాలని అధికారులకు సూచించారు.ఈనెల 16 నుంచి 24 వరకు డిఆర్డిఏ క్లస్టర్ కోఆర్డినేటర్, విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్ ఆధ్వర్యంలో నిరక్షరాస్యుల సర్వే చేపడుతున్నట్లు తెలిపారు. డి ఆర్ డి ఏ, జిల్లా విద్యాశాఖ, ఐసిడిఎస్, గ్రామీణ వార్డు సచివాలయ సిబ్బంది, సమన్వయ సహకారంతో పనిచేయాలని సూచించారు.ఈ పథకం ద్వారా గుర్తించబడిన నిరక్షరాస్యులను వచ్చేనెల నవంబర్ 5వ తేదీ నుంచి మార్చి 15వ తేదీ వరకు ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రం, జీవన నైపుణ్యాలు, వృత్తి నైపుణ్యాలు, ప్రాథమిక విద్య,నిరంతర విద్య వంటి అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రత్యేకంగా ఆర్థిక,డిజిటల్, క్రియాత్మక అక్షరాస్యతకు సంబంధించిన అంశాలపై టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ద్వారా శిక్షణ ఇప్పించడం జరుగుతుందని తెలిపారు.శిక్షణా తరగతులు ఎంపిక చేసిన అంగన్వాడీ కేంద్రాలు కమ్యూనిటీ కేంద్రాలలో ఆరు నెలల పాటు సాయంత్రం వేళల్లో నిర్వహించబడతాయని తెలిపారు.శిక్షణా తరగతులు పూర్తి చేసుకున్న వారికి వచ్చే సంవత్సరం మార్చి నెలలో అసెస్మెంట్ టెస్ట్ నిర్వహించి అందులో ఉత్తీర్ణత సాధించిన వారికి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ ద్వారా సర్టిఫికెట్స్ లు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం కోసం ఈ నెల 25వ తేదీన జరగనున్న స్టేట్ లెవెల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ కు సెర్ప్ నుంచి ఇద్దరు రిసోర్స్ పర్సన్స్ ఎంపిక చేస్తామన్నారు. అలాగే విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లకు, క్లస్టర్ కోఆర్డినేటర్లకు, సెర్ప్ సూపర్వైజర్లకు, ఏపిఎంలకు అక్టోబర్ 29వ తేదీన జిల్లా స్థాయి ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను, నవంబర్ రెండో తేదీన మండల స్థాయి ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను నిర్వహిస్తామని తెలిపారు. ఈ పథకానికి సంబంధించి జిల్లా స్థాయి కమిటీలో చైర్మన్ గా జిల్లా కలెక్టర్ వ్యవహరించనున్నారని, మెంబర్ కన్వీనర్ గా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అడల్ట్ ఎడ్యుకేషన్, సభ్యులుగా డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్, ఉమెన్ వెల్ఫేర్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్,డిపిఓ, డిస్టిక్ ఎడ్యుకేషన్ ఆఫీసర్, డి పి ఆర్ ఓ, జి ఎస్ డబ్ల్యూ ఎస్ నోడల్ అధికారులు సభ్యులుగా ఉంటారని తెలిపారు. అలాగే మండల స్థాయిలో కూడా ఎంపీడీవో చైర్మన్ గా, ఇతర సభ్యులు ఉంటారని పేర్కొన్నారుఈ కార్యక్రమంలో అడల్ట్ ఎడ్యుకేషన్ డిడి ఎం .వి సుబ్బారెడ్డి, డిఆర్డిఏ పిడి ఆనంద్ నాయక్, డీఈఓ అనురాధ, జి ఎస్ డబ్ల్యూ ఎస్ నోడల్ అధికారి సుబ్రహ్మణ్యం, ఐసిడిఎస్, జిల్లా పంచాయతీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గుడ్ టచ్ బ్యాడ్ టచ్ , సైబర్ క్రైమ్ నేరాలపై విద్యార్థిను లు అవగాహన కలిగి ఉండాలి

### -మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం.సుబ్బారావు
### -మహిళా ఎస్ఐ కాంతి ప్రియ



ఏలూరు అక్టోబర్ 15 (తరణం ప్రతినిధి)ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ యొక్క ఆదేశాలతో ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం.సుబ్బారావు మహిళా ఎస్ఐ కాంతి ప్రియ వారి యొక్క సిబ్బంది తో కలిసి ఏలూరు రామకోటి వద్ద గల గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ విద్యార్థినులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ , సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ విద్యార్థినీ లతో మాట్లాడుతూ మహిళల యొక్క భద్రత కొరకు పోక్సో యాక్ట్ , గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అనే అంశాలలో విద్యార్థినులు అవగాహనను కలిగి ఉండాలని అన్నారు.జిల్లా ఎస్పీ యొక్క ఆదేశాలపై బాలికల రక్షణ కొరకు ప్రత్యేకముగా మహిళా పోలీస్ స్టేషన్ మహిళా సిబ్బంది ద్వారా విద్యాసంస్థల వద్ద గస్తీని నిర్వహిస్తున్నామని అన్నారు.విద్యాలయాల వద్ద ఆకతాయిలు వేధింపులకు గురి చేస్తే వెంటనే డయల్ 112 కి సమాచారం అందించిన పది నిమిషాల వ్యవధిలో పోలీసు వారు మీకు రక్షణ కల్పిస్తారని అన్నారు.ఆధునిక ప్రపంచంలో ప్రతి ఒక్కరి చేతిలో ఆండ్రాయిడ్ ఫోన్లను కలిగి ఉన్న నేపథ్యంలో సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా అపరిచిత వ్యక్తులతో పలు జాగ్రత్తలను తీసుకోవాలని అన్నారు.ఇంటర్నెట్ లో విద్యకు సంబంధించినటువంటి అంశాలలో అభిరుచులను కలిగి ఉ ండడం తప్పులేదు గాని అనవసరం విషయాలలో విద్యార్థినిలు ఆసక్తిని కలిగి ఉండరాదని అన్నారు.విద్యార్థులు ఎటువంటి సైబర్ నేరాలకు గురికాకుండగా తగిన జాగ్రత్తలను తీసుకోవాలని మీ చుట్టుపక్కల ఎవరైనా సైబర్ నేరాలకు గురైన వెంటనే 1930 కి సమాచారాన్ని అందించిన ఎడల వారు సహాయ సహకారాలను అందిస్తారని అన్నారు.

# కడప నగరంలో ఉన్న ట్రైబల్స్ హాస్టల్స్ తనిఖీ

### -జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్





కడప అక్టోబర్ 15 (తరణం ప్రతినిధి) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశానుసారంగా, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీదేవి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబా ఫక్రుద్దీన్ కడప నగరంలో ఉన్న ట్రైబల్స్ హాస్టల్స్ తనిఖీ చేశారు. కడప నగరంలోని మరియాపురం, ఐటిఐ సర్కిల్, చిన్నచౌకు , బుడ్డాయి పల్లెల్లో గల బాలుర మరియు బాలికల ట్రైబల్ హాస్టల్ ను న్యాయమూర్తి తనిఖీ చేసి హాస్టల్స్ లోని వంటశాలలను, వసతి గదులను, డైనింగ్ హాలును, స్టోర్ రూమ్ను, పరిసరాలను పరిశీలించారు. వారికి తగు సూచనలు సలహాలు ఇచ్చారు . లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100, మొదలు అంశాలను వివరించారు, ఈ కార్యక్రమంలో ట్రైబల్ హాస్టల్ అధికారులు పాల్గొన్నారు.

# కడప జిల్లా ఇన్ చార్జి మంత్రిగా సవిత



కడప అక్టోబర్ 15 - (తరణం విలేఖరి), వైఎస్సార్ కడప జిల్లా ఇంచార్జ్ మంత్రిగా సవితమ్మను రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ ఎమ్మెల్యేగా గెలిచిన ఆమె బీసీ సంక్షేమం, చేనేత జౌళి శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఇకపై ఆమె కడప జిల్లాకు ఇన్ చార్జ్ మంత్రి గానూ వ్యవహరిస్తారని ఇందులో భాగంగా జిల్లాలో జరిగే ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సవిత పర్యవేక్షిస్తారు.

# ఇంటర్మీడియట్ ఆర్.జె.డి అవినీతి ఆరోపణలపై విచారణ జరపాలి

### -ఎ.ఐ.ఎస్.బి జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్ర ప్రసాద్.

కడప , చిన్న చౌక్ , అక్టోబరు-15-(తరణం విలేఖరి)-కడప ఇంటర్మీడియట్ ఆర్.జె.డి పై వస్తున్న అవినీతి ఆరోపణలపై విచారణజరిపి చర్యలు తీసుకొని రెగ్యులర్ ఆర్.జె.డి ని నియమించాలని డిమాండ్ చేస్తూ కడప ఇంటర్మీడియట్ ఆర్.జె.డి ఆఫీసు ఎదుట ఎ.ఐ.ఎస్.బి ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఎ.ఐ.ఎస్.బి జిల్లా కన్వీనర్ సగిలిరాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.... రాయలసీమ జోన్ 4 ఇంటర్మీడియట్ ఆర్.జె.డి పై అనేక అవినీతి ఆరోపణలు వస్తున్నాయని ముఖ్యంగా జిల్లాలో ఇంటర్మీడియట్ కళాశాలల్లో పనిచేస్తున్న లైబ్రరీ, టైపిస్ట్, కాంట్రాక్టు లెక్చరర్ల బదిలీలలో నిబంధనలు పాటించకుండా అనేక అక్రమాలకు పాల్పడ్డారని ఆయన అన్నారు. ఆర్.జె.డి రవి గతంలో ఆర్.ఐ.ఓ గా, డి.వి.ఈ.ఓ గా పనిచేసిన సమయాలలోకూడా అనేక అక్రమాలకు పాల్పడ్డారని తెలిపారు. జిల్లాలో అన్నిపదవుల్లో పనిచేసి ఇంటర్మీడియట్ వ్యవస్థను శాశిస్తూ అధికారులను మ్యానేజ్ చేస్తూ అనేక అక్రమాలకు పాల్పడుతున్నారని ఆయన అన్నారు. జిల్లాలో అవినీతికి కేరాఫ్ అడ్రెస్సుగా ఆర్.జె.డి నిలిచారని ఆయన అన్నారు రు. ఆర్. జె.డి అవినీతి గురించి జిల్లాలో ఏ ప్రయివేట్ జూనియర్ కళాశాల యాజమాన్యాన్ని అడిగినా కథలు కథలుగా చెబుతారని తెలిపారు. ప్రతి సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలలో జిల్లా చివరి స్థానంలో వస్తున్నదని జిల్లాలో అక్రమ వసూళ్లపై ఉన్న శ్రద్ధ మెరుగైన ఫలితాలు సాధించడంపై లేదని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ఇంటర్మీడియట్ అధికారులు స్పందించి ఆర్.జె.డి అవినీతి ఆరోపణలపై విచారణజరిపి చర్యలు తీసుకొని రెగ్యులర్ ఆర్.జె.డి ని నియమించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఎ.ఐ.ఎస్.బి నగర అధ్యక్షులు అజ్మతుల్లా, నగర నాయకులు చరణ్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.




# ఇంట్లోకి దూసుకెళ్లిన నల్ల కార్బన్ పౌడర్ లారీ



ముద్దనూరు అక్టోబర్ 15( తరణం విలేఖరి) జమ్మలమడుగు వైపు నుండినల్ల కార్బన్ పౌడర్ లోడుతో ముద్దనూరుకు వస్తున్న లారీ అదుపు తప్పి బ్రిడ్జి, ఢీకొని ఇంట్లోకి దూసుకెళ్లింది. ఆర్టిపిపికి చెందిన ఉద్యోగి రవి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి పులివెందులకు వెళ్తుండగా ముద్దనూరులో గేటు వేయడంతో పక్కన నిలబెట్టుకుని ఉన్నారు. లారీ అతి వేగంగా వచ్చి కారును ఢీ కొట్టడంతో కారు వెనుక భాగం దెబ్బతిని వెనక్కు తిరిగింది. లారీతో పాటుగా ఆటో ఇంట్లోకి దూసుకెళ్లింది. ప్రమాదంలో ఎలాంటి ప్రాణహాని జరగక పోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఇలాంటి అక్రమ నల్ల కార్బన్ పౌడర్ వాహనాలు ప్రతినిత్యం భారీ స్థాయిలో ముద్దనూరు మండల పరిసర ప్రాంతాల్లో తిరుగుతున్నాయని నల్ల కార్బన్ పౌడర్ డంపు చేసే వారిని కఠినంగా శిక్షించి అరికట్టాలని ప్రజలందరూ కోరుకుంటున్నారు ఘటనా స్థలానికి పోలీసులు చేరుకుని పరిశీలిస్తున్నారు.

# ఏపీలో ఈ రోజుతో మూతపడనున్న ప్రభుత్వ మద్యం దుకాణాలు

### -రేపటి నుంచి అందుబాటులోకి వస్తున్న ప్రైవేట్ మద్యం దుకాణాలు
### -రేపు ఉదయం 10 గంటలకు తెరుచుకోనున్న కొత్త వైన్ షాపులు
### -లాటరీ ద్వారా నిన్న మద్యం దుకాణాలను కేటాయించిన ప్రభుత్వం




నెల్లూరు అక్టోబర్ 15( తరణం విలేఖరి) ఏపీలో ఈ రోజుతో మూతపడనున్న ప్రభుత్వ మద్యం దుకాణాలు ఏపీలో గత ఐదేళ్లుగా కొనసాగుతున్న ప్రభుత్వ మద్యం దుకాణాలు ఈరోజుతో మూతపడనున్నాయి. రేపటి నుంచి ప్రైవేట్ వైన్ షాపులు తెరుచుకోనున్నాయి. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త ఎక్సైజ్ పాలసీలో భాగంగా... మొత్తం 3,396 మద్యం దుకాణాలకు టెండర్లను ఆహ్వానించారు. లాటరీ పద్ధతి ద్వారా నిన్న మద్యం దుకాణాలను కేటాయించారు. మద్యం దుకాణాలను సొంతం చేసుకున్నవారు రేపటి నుంచి షాపులను తెరుచుకోవచ్చు. రేపు ఉదయం 10 గంటలకు కొత్త వైన్స్ తెరుచుకోనున్నాయి. ఉదయం 10 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు వైన్స్ తెరిచి ఉంటాయి.మద్యం షాపుల కోసం ఏపీ నుంచే కాకుండా తెలంగాణ, కర్ణాటక, ఢిల్లీ, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుంచి కూడా ఆన్ లైన్లో దరఖాస్తులు వచ్చాయి. అమెరికాతో పాటు మరి కొన్ని దేశాల నుంచి కూడా అప్లికేషన్లను వేశారు.

# కడప నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడమే లక్ష్యం

### - ఎమ్మెల్యే ఆర్ మాధవి రెడ్డి ,



- కడప అక్టోబర్ 15 (తరణం విలేఖరి) కడప నగర ప్రజలకు సేవ చేయ డమే తమ లక్ష్యమని కడప ఎమ్మెల్యే ఆర్ మాధవి రెడ్డి అన్నారు సోమవారం బికేఎం వీధికి చెందిన వంకదారి రాము తన మిత్ర బృందం తో టిడిపి పోలిట్ బ్యూరో సభ్యు డు, ఎమ్మెల్యే మాధవి రెడ్డి సమక్షంలో తెలుగు దేశం పార్టీ చేరారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో నగర ప్రజలు అనేక ఇబ్బందులు పడేవా రని ప్రస్తుతం తమ కూటమి ప్రభు త్వం అధికారంలోకి వచ్చాక ప్రశాం తంగా ఉన్నారని చెప్పారు తమకు రాజకీయ కుటుంబ నేపథ్యం ఉందని దాంతో కడప ప్రజలకు స్వచ్ఛందంగా సేవ చేయడమే ధ్యేయమన్నారు రాష్ట్ర ముఖ్యమం త్రి చంద్రబాబు విజన్ 2047 స్ఫూర్తి తో యువకులంతా తెలుగు దేశం పార్టీ లో చేరుతున్నారని రాము మిత్ర బృందాన్ని ఆమె అభినందించారు అనంతరం శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ గత వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో భూకబ్జాలు ఎక్కువ గా జరిగాయని వాటిపై దృష్టి సారించి వారందరికీ న్యాయం చేస్తామని చెప్పారు టిడిపి లో చేరిన వంకదారి రాము మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ 2040 తోపాటు తమ ఎమ్మెల్యే కడప రెడ్డెమ్మ ఆర్ మాధవి రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి టిడిపి లో చేరినట్లు తెలిపారు చేరిన వారిలో కుంచం రామ్మూర్తి, రమేష్, సాయి కృష్ణ,మేడా నరసింహ, కత్తి బద్రి తదితరులు ఉన్నారు

# విద్యా, విజ్ఞాన, శాస్త్ర, సాంకేతిక రంగాలకు సేవలందించిన కలాం చిరస్మరణీయుడు

### - ఎంపీ పుట్టా మహేష్ కుమార్
### ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కార్యాలయంలో ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలు..



ఏలూరు అక్టోబరు 15(తరణం ప్రతినిధి )మాజీ రాష్ట్రపతి, భారతరత్న, అణుశాస్త్ర పితామహుడు, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి వేడుకలను ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు, ఎంపీ కార్యాలయం సిబ్బంది అబ్దుల్ కలాం చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.దేశం కోసం, ప్రజల కోసం, విద్యార్థుల కోసం జీవితాంతం శ్రమించిన మహనీయుడు కలాం అని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఢిల్లీ నుంచి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.విద్యా, విజ్ఞాన, శాస్త్ర, సాంకేతిక రంగాలకు ఎనలేని సేవలందించిన కలాం చిరస్మరణీయులని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కీర్తించారు.సామాన్య కుటుంబంలో జన్మించి అత్యున్నతమైన రాష్ట్రపతి పదవి అలంకరించిన మహోన్నతమైన వ్యక్తి అబ్దుల్ కలాంను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సూచించారు.అబ్దుల్ కలాం జయంతి వేడుక కార్యక్రమంలో కూటమి నాయకులు కాట్రు బాలకృష్ణ, వీర్ల ప్రతాప్, మల్లిపూడి రాజు, ఎంపీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కమలాపురం పోలీస్ స్టేషన్,ఎస్.పి ఆకస్మిక తనిఖీ





కడప అక్టోబర్ 15 (తరణం క్రైమ్ రిపోర్టర్) కమలాపురం పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ స్టేషన్ లోని ఫైల్స్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూస్టేషన్ వచ్చే ఫిర్యాదురుల పట్ల ఎలా ప్రవర్తించాలో సిబ్బందికి సూచించినట్లు ఆయన తెలిపారు. సమాజంలో ప్రజలకు, పోలీసులకు మధ్య ఫ్రెండ్లీ వాతావరణాన్ని ఏర్పాటు చేయదలచినట్లు తెలిపారు. గంజాయి నిర్మూలనలకు ప్రత్యేక దృష్టి సారించామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మధ్యాన్ని సేవించే 8 ప్రాంతాలను గుర్తించి తగు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు తప్పవన్నారు. మోటారు బైక్ డ్రైవ్ చేసే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ఆకస్మిక తనిఖీలో ఎస్పీ వెంట తోపాటు డిఎస్పి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో జిల్లాల ఇన్చార్జ్ మంత్రులు

## ప్రకటించిన రాష్ట్రప్రభుత్వం




కడప, అక్టోబర్ 15 (తరణం క్రైమ్ రిపోర్టర్)జిల్లాలకు ఇన్చార్జ్ మంత్రులను ఏపీ ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. కొందరు మంత్రులకు రెండు జిల్లాల బాధ్యతలు అప్పగించారు. ఆ వివరాలివీ..శ్రీకాకుళం- కొండపల్లి శ్రీనివాస్విజయనగరం- వంగలపూడి అనితపార్వతీపురం మన్యం, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్కోనసీమ- అచ్చెన్నాయుడువిశాఖపట్నం- డోలా బాలవీరాంజనేయస్వామి

అల్లూరి సీతారామరాజు- గుమ్మిడి సంధ్యారాణిఅనకాపల్లి- కొల్లు రవీంద్రకాకినాడ- పొంగూరు నారాయణతూర్పుగోదావరి- నిమ్మల రామానాయుడుఏలూరు- నాదెండ్ల మనోహర్పశ్చిమగోదావరి, పల్నాడు- గొట్టిపాటి రవికుమార్ఎన్టీఆర్- సత్యకుమార్ యాదవ్కృష్ణా- వాసంశెట్టి సుభాష్గుంటూరు- కందుల దుర్గేష్బాపట్ల- కొలుసు పార్థసారథిప్రకాశం- ఆనం రామనారాయణరెడ్డినెల్లూరు- ఎన్ఎండీ ఫరూక్నంద్యాల- పయ్యావుల కేశవ్అనంతపురం- టీజీ భరత్శ్రీసత్యసాయి, తిరుపతి- అనగాని సత్యప్రసాద్అన్నమయ్య- బీసీ జనార్ధనెడ్డివైఎస్ఆర్- ఎస్. సవితచిత్తూరు- మండిపల్లి రాంప్రసాదొడ్డి

# ఎ.ఎస్.ఐ కుటుంబానికి రూ 2 లక్షల ఆర్థిక సాయం

## అదనపు ఎస్.పి (పరిపాలన) కె.ప్రకాష్ బాబు అండగా ఉంటామని భరోసా



కడప అక్టోబర్ 15 (తరణం క్రైమ్ రిపోర్టర్) బద్వేలు రూరల్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తూ ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఎ.ఎస్.ఐ ఆర్.అన్వర్ కుటుంబానికి జిల్లా ఎస్.పి వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు అదనపు ఎస్.పి (పరిపాలన) కె.ప్రకాష్ బాబు రూ.2.5 లక్షల ఆర్థిక సాయాన్ని చెక్కు రూపంలో అందచేశారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎ.ఎస్.ఐ ఆర్.అన్వర్ సతీమణి బీబీజాన్ కు అదనపు ఎస్పీ (పరిపాలన) కె.ప్రకాష్ బాబు అందచేశారు. పోలీస్ సంక్షేమంలో భాగంగా ఏర్పాటు చేసిన పోలీస్ వితరణ నిధి నుండి దీనిని అందచేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ దివంగత ఎ.ఎస్.ఐ కుటుంబ యోగక్షేమాలు విచారించారు. పిల్లల చదువులకు, కుటుంబానికి తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అంకిత భావంతో విధులు నిర్వర్తించే సిబ్బంది మరణించడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో డి.పి.ఓ ఏ.ఓ ఎన్.జ్యోతి, బి.సెక్షన్ సూపరింటెండెంట్ బి.శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు.

# ఆర్.జే.డి అవినీతి ఆరోపణలపై విచారణ జరపాలి

## - ఏ.ఐ.ఎస్.బి జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్ర ప్రసాద్,

- కడప అక్టోబర్ 15 - (తరణం విలేఖరి) ఇంటర్మీడియట్ ఆర్.జే.డి పై వస్తున్న అవినీతి ఆరోపణలపై విచారణ జరిపి చర్యలు తీసుకొని రెగ్యులర్ ఆర్.జే.డి ని నియమించాలని డిమాండ్ చేస్తూ కడప ఇంటర్మీడియట్ ఆర్.జే.డి ఆఫీసు ఎదుట ఏ.ఐ.ఎస్.బి ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించడం జరిగింది.ఈసందర్భంగా ఏ.ఐ.ఎస్.బి జిల్లా కన్వీనర్ సగిలి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ.... రాయలసీమ జోన్ 4 ఇంటర్మీడియట్ ఆర్.జే.డి పై అనేక అవినీతి ఆరోపణలు వస్తున్నాయని ముఖ్యంగా జిల్లాలో ఇంటర్మీడియట్ కళాశాలల్లో పనిచేస్తున్న లైబ్రరీ, టైపిస్ట్, కాంట్రాక్టు లెక్చలర్స్ బదిలీలలో నిబంధనలు పాటించకుండా అనేక అక్రమాలకు పాల్పడ్డారని వారు అన్నారు. ఆర్.జే.డి రవి గారు గతంలో ఆర్.ఐ.ఓ గా, డి.వి.ఈ.ఓ గా పని చేసిన సమయంలో కూడా అనేక అక్రమాలకు పాల్పడ్డారని తెలిపారు. ఇంటర్మీడియట్ అధికారులు స్పందించి ఆర్.జే.డి అవినీతి ఆరోపణలపై విచారణ జరిపి చర్యలు తీసుకొని రెగ్యులర్ ఆర్.జే.డి ని నియమించాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు




చెప్పడతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఏ.ఐ.ఎస్.బి నగర అధ్యక్షులు అజ్మతుల్లా, నగర నాయకులు చరణ్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కమలాపురం మండలంలో పొలం పిలుస్తోంది

కమలాపురం, అక్టోబర్ 15(తరణం విలేకరి) కమలాపురం మండలంలోని లేటపల్లె మరియు పొడదు ర్తి గ్రామాలలో మంగళవారము పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి ఏం. సరస్వతి మాట్లాడుతూ పొలం పిలుస్తోంది కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని రైతులకు తెలియజేశారు.పొలం పిలుస్తుంది కార్యక్రమం లక్ష్యం ఏమనగా రైతులు మెరుగైన సాగు పద్ధతులను అవలంబించి సాగు వ్యయాన్ని తగ్గించి రైతుల ఆదాయ స్థాయిలను పెంచడం. అంతేకాకుండా పొలం పిలుస్తుంది కార్యక్రమంలో వ్యవసాయ మరియు అనుబంధ రంగాల సమాచారాన్ని మరియు జ్ఞానాన్ని ,నూతన పద్ధతులను వ్యవసాయ విస్తరణ సిబ్బంది ద్వారా రైతులకు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు.మండల వ్యవసాయ అధికారి ఎం సరస్వతి మాట్లాడుతూ వేరుశనగ పంట యొక్క యాజమాన్య పద్ధతులను తెలియజేశారు. వేరుశనగ పంటలో విత్తన శుద్ధి తప్పనిసరిగా పాటించాలని విత్తన శుద్ధికి ఇమిడాక్లోప్రిడ్ మరియు మందును 2 మిల్లీమీటర్లు కేజీ విత్తనానికి ఉపయోగించి మొవ్వ కుళ్ళు మరియు కాండం కుళ్ళు తెగుళ్ళను నివారించవచ్చు అని తెలియజేశారు. వేరుశనగ పంటలో ఎర పంటగా అలసందపంటను వేయడం వలన మిత్ర పురుగులను పొలంలో పెంచవచ్చని తెలిపారు. అంతేకాకుండా రక్షక పంటగా జొన్న లేదా మొక్కజొన్న లేదా సజ్జ పంటలను తప్పనిసరిగా వేసుకోవాలని సూచించారు తద్వారా వైరస్ తెగుళ్లను నివారించవచ్చు అని తెలియజేశారు. పొలంలో ఎకరాకు 10 నుంచి 15 చొప్పున పసుపు రంగు ,నీలం రంగు, తెలుపు రంగు జిగురట్టలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. వేరుశనగలు మేలైన యాజమాన్య పద్ధతులను చేపట్టి అధిక దిగుబడులను సాధించాలని మండల వ్యవసాయ అధికారి తెలిపారు. రసం పీల్చే పురుగులైన పేను బంక పచ్చ దోమ, తెల్ల దోమ, తామర పురుగులు మొక్కల నుండి రసం పీల్చడమే కాకుండా వైరస్ తెగుళ్లను వ్యాప్తి చేస్తాయి వీటి అదుపు కోసము పంట విత్తిన తర్వాత 20 రోజుల వయస్సులో జిగురు పూసిన పసుపు



నీలి మరియు తెలుపు రంగు అట్టలను ఎకరాకు 15 నుంచి 20 చొప్పున శత్రు పురుగులు ఈ రంగులకు ఆకర్షితమై వచ్చి అట్టలకు అతుక్కుని చనిపోతాయి. పంటలలో హానికర పురుగుల నివారణకు లింగాకర్షక బుట్టలు వాడాలని తెలిపారు.వరిలో కాండం తొలిచే పురుగు , వేరుశ నగలొ ఎర్ర గొంగళి పురుగు ప్రత్తిలో గులాబీ రంగు పురుగు మరియు మచ్చల పురుగు అపరాలలో శనగపచ్చ పురుగు పొగాకు లద్దె పురుగు నివారణకు లింగాకర్షక బుట్టలు ప్రధాన పాత్ర పోషిస్తాయి. ఈ బుట్టలను పంటలలో పెట్టినప్పుడు మగరెక్కల పురుగులు వాసనను గ్రహించి ఆడపురుగులు ఉన్నాయేమో అని ఊహించి బుట్టలలో పడతాయి ఈ విధంగా చేయడం వలన శత్రు పురుగులు ఉనికిని గ్రహించవచ్చు వీటి ఉనికిని బట్టి పంటలలో ఆర్థిక నష్టపరిమితి స్థాయిని అంచనా వేసి అవసరాన్ని బట్టి సస్యరక్షణ చర్యలు చేపట్టవచ్చునని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# తలనీలాల ద్వారా 2 లక్షల 35 వేలు ఆదాయం



సిద్ధవటం అక్టోబర్ 15(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) లంకమల అభయారణ్యంలో వెలసిన శ్రీ నిత్యపూజ స్వామి దేవస్థానం నందు కార్తీక మాసం కు సంబంధించి తలనీలాల వేలంపాట నిర్వహించారు.ఈ వేలంపాట లో చాపాడు మండలము పల్లవోలు కు చెందిన జి.రామ కృష్ణ రూ2,35,000/-హెచ్చు పాటదారుడుగా పాటను దక్కించుకున్నాడు.గత సంవత్సరం కంటే రూ1,000/-పెరిగింది.ఈ కార్యక్రమం లో దేవాదాయ ధర్మ దాయశాఖ కార్యనిర్వహణాధికారి మోహన్ రెడ్డి,రాజంపేట ఇన్స్పెక్టర్ జనార్ధన్, జ్యోతి వెంకట సుబ్బా రెడ్డి వంతాటిపల్లి గ్రామ ప్రజలు,ఆలయ సిబ్బంది చంద్ర పాల్గొన్నారు.

# ఘనంగా ఏపీజే అబ్దుల్ కలాం జయంతి

## - తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి ఎస్ అమీర్ బాబు,



- కడప అక్టోబర్ 15 - (తరణం విలేఖరి), మన భారతదేశానికి 11వ రాష్ట్రపతిగా ఏ పీ జే అబ్దుల్ కలాం ఎన్నికై భారత దేశ ప్రజలు గుర్తు ఉండేలా ఆయన ప్రజలకు సేవలు అందించారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి ఎస్. అమీర్ బాబు అన్నారు. మంగళవారం నా రహమతీయ ఫంక్షన్ హాల్ నందు ఏపీజే అబ్దుల్ కలాం 93వ జయంతి సందర్భంగా అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగినది. అబ్దుల్ కలాం ప్రతిరోజు ఉదయం దినపత్రికల ను పంపిణీ చేస్తూ కృషి పట్టుదలతో అయినా రాష్ట్రపతి గా పదవి చేపట్టడం ఎంతో విశేషమని ఆయన కొనియాడారు. 1997 సంవత్సరంలో ఏపీజే అబ్దుల్ కలాంకు భారత ప్రభుత్వం భారతరత్న బిరుదు ఇచ్చి సత్కరించడం జరిగిందని ఆయన గుర్తు చేశా రు. ఈ కార్యక్రమంలో ఆర్కే అబ్దుల్ రాయల్ కరీముల్లా. యూ. ఎమ్. ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి. రఫీ ఖాన్ బి. ఏ. చాంద్ భాషా అమానుల్లా తదితరులు పాల్గొన్నారు.

# యువతకు వరం

## పీఎం ఇంటర్ షిప్ పథకం.

కమలాపురం, అక్టోబర్ 15(తరణం విలేకరి)కేంద్ర ప్రభుత్వం 2024 బడ్జెట్లో ప్రకటించిన 'ప్రధాన మంత్రి ఇంటర్న్‌షిప్ పథకం'ను ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఇంటర్న్‌షిప్ పథకం కింద అభ్యర్థుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ శనివారం (అక్టోబర్ 12) నుంచి ప్రారంభమైంది. అయితే.. ఇంటర్న్‌షిప్ స్కీమ్ పోర్టల్ ప్రారంభించిన 24 గంటల్లో నమోదు చేసుకున్న అభ్యర్థుల సంఖ్య 1,55,109కి చేరిందని అధికారులు వెల్లడించారు. ఈ పథకం ద్వారా మన దేశంలోని 500 అగ్రగామి కంపెనీల్లో 12 నెలలపాటు ఇంటర్న్‌షిప్ చేసేందుకు ఈ పథకం అవకాశం కల్పిస్తుంది.దేశవ్యాప్తంగా యువతో ఉపాధి అవకాశాలను ప్రోత్సహించేందుకు మోదీ సర్కార్ ఈ కీలక నిర్ణయం తీసుకుంది. విద్యార్థుల్లో నైపుణ్యపరమైన శిక్షణతో కూడిన విద్యను అందించాలని సంకల్పించింది. ఇందులో భాగంగా నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో ఈ పథకాన్ని ప్రకటించారు. ఈ చొరవతో, ప్రతిభను వెతుకుతున్న సంస్థలకు, అవకాశాల కోసం ఎదురుచూస్తున్న యువతకు మధ్య ప్రభుత్వం వారధిని నిర్మించింది. ఈ ఇంటర్న్‌షిప్ అవకాశాలు 24 రంగాలలో విస్తరించి ఉన్నాయి. ముఖ్యంగా చమురు, గ్యాస్, ఇంధన రంగంలో ఎక్కువ ఉపాధి అవకాశాలు ఉన్నాయి. అలాగే.. ట్రావెల్, టూరిజం, ఆటోమోటివ్, బ్యాంకింగ్, ఆర్థిక సేవలు మొదలైనవి. కార్యకలాపాల నిర్వహణ, ఉత్పత్తి, తయారీ, నిర్వహణ, అమ్మకాలు, మార్కెటింగ్‌తో సహా 20 కంటే ఎక్కువ రంగాలలో యువతకు ఇంటర్న్‌షిప్ అవకాశాలు ఉన్నాయి. ఇంటర్న్‌షిప్ చేయాలనుకునే వారికి దేశవ్యాప్తంగా అవకాశాలు ఉంటాయి. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని 737 జిల్లాల్లో అందుబాటులోకి వచ్చింది.అర్హత, ఆసక్తిగల అభ్యర్థులు ద్వారా ఈ ఇంటర్న్‌షిప్ కోసం ఆధార్, బయోడేటాతో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ఎంపికైన వారికి 12 నెలలపాటు రూ.5 వేల చొప్పున అందిస్తారు. ఏకకాల గ్రాంటు కింద రూ.6 వేలు కూడా ఇస్తారు. ఇంటర్న్‌షిప్‌లు డిసెంబరు 2వ తేదీన ప్రారంభమవుతాయి. 21-24 ఏళ్ల మధ్య వయసున్న అభ్యర్థులే ఈ పథకం ద్వారా లబ్ధి పొందేందుకు అర్హులు.విద్యార్హతల విషయానికొస్తే..ఇంటర్న్‌షిప్ స్కీమ్‌కు అర్హత సాధించడానికి, దరఖాస్తుదారులు తమ ఉన్నత పాఠశాల విద్యను పూర్తి చేసి ఉండాలి. ఐటిఐ నుండి సర్టిఫికేట్, పాలిటెక్నిక్ ఇన్‌స్టిట్యూట్ నుండి డిప్లొమా లేదా బిఎ, బీఎస్సీ, బీకాం, బి సి ఎ,, బి బి ఏ లేదా బి ఫార్మసీ వంటి డిగ్రీని కలిగి ఉండాలి. ఆన్‌లైన్ లేదా దూరవిద్య ప్రోగ్రామ్‌లలో నమోదు చేసుకున్న విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.

# ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఉచిత డీఎస్సీ శిక్షణ

## - అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ సి.లక్ష్మీనారాయణ

కడప అక్టోబర్ 15 (తరణం ప్రతినిధి)సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖలు, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా రాష్ట్రవ్యాప్తంగా 5050 మంది ఎస్సీ, ఎస్టి అభ్యర్థులకు ఎస్ జి టి, స్కూల్ అసిస్టెంట్ల పోస్టుల కోసం డీఎస్సీలోఇచ్చే ఉచిత శిక్షణ కోసం దరఖాస్తులు చేసుకోవాలని కడప అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ సి.లక్ష్మీనారాయణ తెలిపారు. టెట్ అర్హత కలిగి ఉండి, వార్షిక ఆదాయం రూ2.50 లక్షల లోపు ఉన్న ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు ఈనెల 21వ తేదీ లోపు జ్ఞానభూమి వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 27న స్క్రీనింగ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. మెరిట్ లిస్టు ప్రకారం ఉచిత డీఎస్సీ శిక్షణ తీసుకునేందుకు ఎంపిక చేయబడతారన్నారు. మరిన్ని వివరాల కోసం వెబ్ సైట్ ను సందర్శించాలన్నారు.

www.jnanabhumi.ap.gov.in

# సజావుగా ఇసుక పంపిణీ చేయాలి

### -ఈ నెల 16 తేదీ నుండి ఆన్లైన్ మరియు ఆఫ్ లైన్ బుకింగ్ ద్వారా ఇసుకను బుక్ చేసుకోవచ్చు
### -జిల్లా కలెక్టర్ శంకర్ లోతేటి



కడప- అక్టోబర్,15 (తరణం బ్యూరో ) :- ప్రజలకు సజావుగా ఇసుక పంపిణీ చేసి ప్రభుత్వానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని జిల్లా కలెక్టర్ శంకర్ లోతేటి అన్నారు.మంగళవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లాలో ఇసుక పంపిణీ పై సంబంధిత అధికారులతో, ఇసుక ఏజెన్సీ ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అందరికీ అందుబాటులో ఇసుకను అందించాలని ప్రభుత్వానికి, జిల్లాకు ప్రతిష్టలు తీసుకురావాలని చెప్పారు. జిల్లాలో 7 ఇసుక రీచ్ లలో ఇసుక అందుబాటులోకి తీసుకొచ్చామని అన్నారు. పెల్లి మర్రి మండలం పరిధిలోని నందిమండలం, కొత్త గంగిరెడ్డిపల్లి, కొండూరు, మాచనూరు, వల్లూరు మండలంలోని పైడి కాలువ, కొండాపురం మండలంలోని బెడుదూరు, చక్రాయపేట మండలంలోని మారెళ్ళ మడక ఇసుక రీచ్ లలో ఈనెల 16 తేదీ నుండి ఆన్లైన్ మరియు ఆఫ్ లైన్ బుకింగ్ ద్వారా ఇసుకను బుక్ చేసుకోవచ్చునని చెప్పారు. ఆన్లైన్ ద్వారా ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, ద్వారా ఆఫ్ లైన్ మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు చేసుకోవచ్చు అన్నారు. ఆఫ్ లైన్ ద్వారా రీచ్ వద్దకే వినియోగదారుడు వెళ్లి బుక్ చేసుకోవచ్చు అని చెప్పారు. ఇందుకు సంబంధించి వినియోగదారుడు సొంత వాహనం లేదా ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన వాహనం లో ఇసుకను తీసుకోపోవచ్చునన్నారు. ఇందులో ఇసుకను 50 శాతం ఆన్లైన్ కు, 50 శాతం ఆఫ్ లైన్ కు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఈ బుకింగ్ సంబంధించిన పంపిణీలో ఏపీ మేనేజ్మెంట్ యాప్ సిస్టంలో చేసుకోవచ్చు అన్నారు. ప్రతి లావాదేవీలు ఆన్లైన్ ద్వారానే జరుగుతుందన్నారు. గ్రామ సచివాలయ స్టాక్ ఇన్చార్జిలు బుకింగ్ మరియు డెలివరీలు నిర్వహిస్తారని అన్నారు. ఇందుకు వినియోగదారుడు ఆధార్ కార్డు, మొబైల్ నెంబరు, లోకేషన్ ఫోటోను తీసుకువెళ్లాలని చెప్పారు. వినియోగదారుడు ఏ వాహనం ఎంచుకుంటారో తెలపాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, జిల్లా మైన్స్ అధికారి సూర్యచంద్రరావు, ఆర్ ఐ విమలమ్మ, తాత్కాలిక ఏజెన్సీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# దార్శనికుడు అబ్దుల్ కలాం

### అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షుడు సాయి లోకేష్



రాజంపేట.అక్టోబర్. 15(తరణం ప్రతినిధి) మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం విద్యాగుణంతోపాటు, సేవా రంగంలో దార్శనికుడు అని బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ తెలిపారు. మంగళవారం బిజెపి పార్లమెంటు కార్యాలయంలో అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సాయి లోకేష్ మాట్లాడుతూ దేశానికి అబ్దుల్ కలాం చేసిన సేవలు గురించి కొనియాడారు. దేశ యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మైనారిటీ మోర్చా ఉపాధ్యక్షులు షబ్బీర్ అహ్మద్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్, జిల్లా కార్యదర్శి సమ్మెట నరేంద్ర రాజు, బిజెపి నాయకులు తోట రామయ్య, జనసేన నాయకులు అబ్బిగారి గోపాల్, హరి రాజు, రవి, రమణయ్య, హరి, చిన్న, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మరో 48 గంటలు పాటు అందరూ అప్రమత్తంఉండాలి

### కలెక్టర్ ఆనంద్



నెల్లూరు అక్టోబర్ 15(తరణం బ్యూరో )జిల్లాలో మరో 48 గంటల పాటు అందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ.. జిల్లాలో గడచిన 24 గంటల్లో 80 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదయిందన్నారు. జిల్లాలో 11 మండలాల్లో 100 మిల్లీమీటర్లు పైగా వర్షపాతం నమోదయిందన్నారు. జిల్లాలో భారీ వర్షాల వల్ల ఎక్కడ కూడా ప్రజల ప్రాణ ఆస్తి నష్టం జరగలేదని ఆయన చెప్పారు. జిల్లాలో ప్రజలందరూ కూడా మరో 48 నుండి 72 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలియజేశారు. భారతీయ వాతావరణ శాఖ మరో 48 గంటల పాటు భారీ వర్షాలు కురుస్తాయని సూచనల మేరకు ప్రజలందరూ కూడా జాగ్రత్తగా ఉండాలన్నారు. జిల్లాలో భారీ వర్షాలను ఎదుర్కొనేందుకు యంత్రాంగం అంతా కూడా సిద్ధంగా ఉందని ఆయన తెలియజేశారు. జిల్లాలో అధికారులందరూ కూడా పనిచేసే చోటే ఉండాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. జిల్లాలో లోతట్టు ప్రాంతాల ప్రజలను అవసరమైన చోట సురక్షిత ప్రాంతాలకు తరలించామన్నారు.ఇతర లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను తరలించడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన చెప్పారు. జిల్లాలో కావలి, ఆత్మకూరు, సంగం మండలాలలో తుఫాను పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పునరావాస కేంద్రాలలో ప్రజలకు ఆహారం, త్రాగునీరు, పాలు అన్ని రకాల సౌకర్యాలు అందించడానికి తీసుకున్నామని ఆయన చెప్పారు. తుఫాను నేపథ్యంలో కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామన్నారు. తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు సహాయం కొరకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. జిల్లాలో సోమశిల జలాశయం 78 టీఎంసీల సామర్థ్యం ఉందని ,ప్రస్తుతం 52 టీఎంసీ లు వున్నాయని ,వర్షాల వల్ల ఎలాంటి ఇబ్బంది లేదని ఆయన తెలియజేశారు.

# అమ్మ పేరు తో ఒక మొక్క నాటుదాం

### - జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వర్ సేవా సమితి
### -గాంధీనగర్ హై స్కూల్ హెచ్.ఏం పుష్పకుమారి





కడప అక్టోబర్ 15 (తరణం ప్రతినిధి )భారత భూమి ని కాలుష్య రహిత భూమి గా చేయాలన్నా సంకల్పంతో ప్రతి భారతీయుడు నడుంబిగించి మనకు జన్మనిచ్చిన అమ్మ పేరు తో ఒక మొక్కను నాటి పెంచాలని గాంధీనగర్ హై స్కూల్ హెచ్.ఏం పుష్పకుమారి అన్నారు. నెహ్రూ యువ కేంద్ర కడప వారి సహకారం తో జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వర్ సేవా సమితి ఆధ్వర్యంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా కడప స్థానిక గాంధీనగర్ హైస్కూల్లో నిర్వహించిన అమ్మ పేరు తో ఒక మొక్క నాటుదాం అనే కార్యక్రమం లో ఏపీజే అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన ఆమె మాట్లాడుతూ చెట్లను నాటి పెంచడం బాధ్యతగా తీసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా జే.బీ.వీ.ఎస్. ది ప్రిజర్వర్ సేవా సమితి వ్యవస్థాపకుడు మరియు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్ అయిన అశోక్ మాట్లాడుతూ జన్మ నిచ్చిన అమ్మను ఎంత గా ప్రేమించి జాగ్రత్తగా వారిని చూసుకుంటామే అలాగే ప్రకృతిని ప్రేమించాలని అందుకు నిదర్శనంగా మొక్కలు నాటి పెంచాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది రమేష్, మేరీ, రాజ్యలక్ష్మి, సంస్థ సభ్యులు సంస్థ సభ్యులు కాశీవిశ్వనాద్ తదితరులు పాల్గొన్నారు.

# మంచినీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

### రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి నియోజకవర్గంలో మంచినీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సంబేపల్లి మండలం, అంబేద్కర్ కాలనీ నందు రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి నూతన బోరు ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ....రాయచోటి నియోజకవర్గంలోని రాయచోటి, సంబేపల్లి, గాలివీడు, లక్కిరెడ్డిపల్లె, రామాపురం, చిన్నమండెం మండలాలలో నీటి సమస్య పరిష్కరించేందుకు అన్ని విధాల చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. గతంలో రాయచోటి నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోక ఎంతో వెనుకబడి ఉందన్నారు.ముఖ్యంగా నీటి సమస్య అధికంగా ఉ ఒడడంతో చాలా గ్రామాలలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నీటి సమస్య పరిష్కరించేందుకు ప్రతి గ్రామంలో నూతనంగా బోరు వేసి సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాబోయే రోజులలో ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, మంచినీటి సమస్య వీధిలైట్లు తదితర సమస్యలన్నీ పరిష్కరించి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# చేతుల శుభ్రతతో వ్యాధులు దూరం

### - మండల విద్యాశాఖ అధికారి 2 సత్య నాగరాజు



ఖాజీపేట అక్టోబర్ 15 (తరణం విలేకరి) సార్డ్స్, గ్రామాలయ ఆధ్వర్యంలో "డేటాల్ బనేగా స్వస్త్ ఇండియా "ప్రాజెక్ట్ లో భాగంగా అంతర్జాతీయ చేతుల పరిశుభ్రతా దినోత్సవం (గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే) సందర్భంగా ఖాజీపేట బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను నందు విద్యార్థినులకు చేతుల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారి 2 సత్య నాగరాజు మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి రోజూ చేతులను శుభ్రంగా కడుక్కోవడం వల్ల వ్యాధికారక క్రిములు తొలగిపోయి సంపూర్ణ ఆరోగ్యంతో ఉండొచ్చు అని, తినడానికి ముందు, బాత్రూమ్కు వెళ్లి వచ్చిన తర్వాత చేతులు శుభ్రం చేసుకోవడం ఎంతో మంచిదని విద్యార్థినులకు సూచించారు. అందులో భాగంగానే ప్రతి సంవత్సరం అక్టోబర్ 15 న అంతర్జాతీయ చేతుల పరిశుభ్రతా దినోత్సవం ( గ్లోబల్ హ్యాండ్ వాష్ డే)గా పాటిస్తున్నారన్నారు. చేతులు పరిశుభ్రత లేకపోవడం వల్ల ప్రతీ సంవత్సరం అతిసార, శ్వాస కోస సంబంధింత వ్యాధులతో పిల్లలు అధిక సంఖ్యలో మర ణిస్తున్న నేపథ్యంలో 2008లో ఐక్యరాజ్య సమితి అక్టోబర్ 15న వరల్డ్ హ్యాండ్ వాష్డేగా ప్రకటించిందన్నారు. గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే సందర్భంగా నిర్వహించిన చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అతిథులు చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సత్య సుజాతమ్మ, ఉమాదేవి,అంజనా దేవి,డి బి ఎస్ ఐ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ విష్ణు వర్ధన్, ఉపాధ్యాయురాలు అంజనా దేవి, వాలంటీర్ ఉపేంద్ర విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం టెండర్లలో కూటమి నేతల సిండికేట్

### -కాంగ్రెస్ నేత మధు రెడ్డి.



కడప , చిన్న చౌక్ , అక్టోబరు-15-(తరణం విలేఖరి )- మద్యం టెండర్లలో కూటమి నేతలు సిండికేట్ అయ్యారని కాంగ్రెస్ నేత మధు రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన మద్యం పాలసీలో భాగంగా ప్రైవేటు దుకాణాలకు 14వ తేదీన టెండర్లు నిర్వహించడం జరిగిందని,రాష్ట్రవ్యాప్తంగా 3396 మద్యం దుకాణాల కోసం దాదాపు 89 వేల దరఖాస్తులు వచ్చాయని,ఈ టెండర్లలో కూటమి నేతలు సిండికేట్ గా ఏర్పడి దాదాపు 90 శాతం వరకు మద్యం దుకాణాలను దక్కించుకున్నారన్నారు. మిగిలిన 10 శాతం మద్యం దుకాణాలు వచ్చినవాళ్ళని కూడా కమీషన్ కోసం రాజకీయ ఒత్తిడిచేసి , వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నారని,ఇదేనా మీ అవినీతి , దౌర్జన్యంలేని పాలన అని విమర్శించారు .

PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 37/1342-2-3, CHALAMAREDDY PALLI , THILAKNAGAR, RAMANJANEYAPURAM, POST,KADAPA, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT EDITOR OFFICE 37/1342-2- 3 CHALAMAREDDY PALLI , THILAKNAGAR, RAMANJAYANEPURAM,POST,KADAPA, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email : tharanamkvsm@gmail.com.